

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 సంచిక : 209 బుధవారం 15 ఏప్రిల్ 2026 పేజీలు 8 వెల : 05




# బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ

- బీజేపీ తొలి సీఎంగా రికార్డ్
- బిహార్‌లో బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎంపికైన సమ్రాట్ చౌధరీ
- నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు
- బుధవారం లోక్‌భవన్‌లో సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నట్లుగా సమాచారం.

## 45 లక్షల మందికి క్వాంటం..

# ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ

- దేశంలో తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీల ఆవిష్కరణ
- 1 ఎస్,1క్యూ క్వాంటం టెస్ట్‌బెడ్‌లను జాతికి అంకితం చేసిన సీఎం చంద్రబాబు
- క్వాంటం టెక్నాలజీకి అమరావతిని లాంచ్ పాడ్‌గా మారుస్తాం
- ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలీటీ, మేథాటవర్స్‌లో 1 క్యూ పేరిట మరో క్వాంటం సిస్టం ఏర్పాటు



**అమరావతి**

ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదే శ్‌లో ఓ సరికొత్త టెక్ అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ ఆవిష్కృతమైంది. అమరావతిలోని ఎస్‌ఆ ర్ఎం యూనివర్సిటీ, గన్నవరంలోని మేధా టవర్స్ వద్ద ఏర్పాటు చేసిన 1 ఎస్, 1 క్యూ క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేశారు. క్వాంటం టెక్నాలజీకి అమరావతిని లాంచ్ పాడ్‌గా మారుస్తామని ముఖ్యమం త్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. క్వాంటం రిఫరెన్స్ ఫెసిలి టీలను ప్రారంభించిన అనంతరం క్వాంటం రంగ నిపుణులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు - మిగతా3లో



# ఈ ఏడాది వర్షాలు తక్కువే!

- నైరుతి రుతుపవనాలపై ఎల్‌నినో ప్రతికూల ప్రభావం
- ఈ ఏడాది సాధారణం కంటే తక్కువగా వర్షాలు పడుతాయని ఐఎండీ అంచనా
- సాధారణ సగటులో 92 శాతం వర్షపాతం నమోదుకావచ్చుని వెల్లడి
- ఎల్‌నినో వల్ల వర్షాలపై ప్రతికూల ప్రభావం ఉంటుందని అంచనా

**అమరావతి**

దేశవ్యాప్తంగా ఈ ఏడాది నైరుతి రుతుపవనాల వర్షపాతం జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. దీర్ఘకాలిక వర్షపాత అంచనాల ప్రకారం ఈ సీజన్‌లో వర్షపాతం సాధారణ సగటులో 92 శాతంగా ఉండవచ్చుని పేర్కొంది. దీనికి అదనంగా లోటుగా 5 శాతం మార్పు ఉండవచ్చుని తెలిపింది. ఐఎండీ అంచనాల ప్రకారం వర్షపాత - మిగతా3లో



# ఛత్తీస్‌గఢ్ పవర్‌ప్లాంట్‌లో బాయిలర్ పేలుడు..

- 10 మంది మృతి.. 40 మందికి గాయాలు
- ప్రమాద స్థలంలో శిథిలాల కింద మరికొందరు కార్మికులు చిక్కుకుని ఉన్నట్లు అనుమానం
- ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్

## రాజ్యాంగాన్ని బీజేపీ, ఆరెస్సెస్

# ఆలోచనలు ధ్వంసం చేస్తున్నాయి

- కాషాయ పార్టీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోంది
- బీజేపీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోంది
- బంగాల్‌లో బీజేపీ ఓటు చోరీ చేసేందుకు మమతా ప్రభుత్వమే అవకాశం ఇచ్చింది
- రాహుల్ గాంధీ ఆరోపణలు



## కుంభమేళా తరహాలో

# గోదావరి పుష్కరాలు



**దిశానిర్దేశం చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**వివరాలు వెల్లడించిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**

**అమరావతి**


2027లో వచ్చే గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకం గా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. త్వరలోనే రాజమహేంద్రవరంలో కూటమి నాయకుల తో గోదావరి పుష్కరాలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. నిడదవోలు నియోజకవర్గంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ ద్వారా జరుగుతున్న అభివద్ధి పనుల వివరాలను ఆరా తీసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. వివ రాలను మంత్రి దుర్గేష్ వెల్లడించారు. మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివిధ అంశాలపై చర్చించారని, - మిగతా3లో



# 850కి లోక్‌సభ స్థానాలు

- డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు
- మహిళా రిజర్వేషన్ల అమలుకు కేంద్రం సిద్ధం
- దేశంలోని చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు
- 2011 జనాభా లెక్కల ప్రకారమే లోక్‌సభ సీట్ల పెంచాలని బిల్లులో ప్రతిపాదించిన కేంద్రం
- ఈనెల 16న లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న కేంద్రం

# దారెత్తిస్తున్న ఎండలు, వడగాడ్పులు



- నేడు 42-44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం
- రాష్ట్రంలో మరింత ప్రభావం చూపనున్న ఎండలు, వడగాడ్పులు
- నేడు కోస్తా, రాయలసీమలో 42-44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం
- ఎండ తీవ్రత, ఉక్కపోతపై ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్న అధికారులు

**అమరావతి**

రాష్ట్రంలో వేసవి కాలం మొదలు కావడంతో రోజురోజుకీ ఎండలు, వడగాడ్పులు పెరిగిపోతు న్నాయి. ఉదయం 10 గంటలు దాటిందంటే చాలు ప్రజల ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు హడలిపోతున్నారు. ఎండ తీవ్రత, వడగాల్పులు, ఉక్కపోత పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకో వాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ క్రమం లో రాష్ట్రంలో ఎండ తీవ్రత మరింత ప్రభావం చూపనుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. కడప జిల్లాలోని ఒంటిమిట్టలో ఈ రోజు - మిగతా3లో



# ఆర్టికల్ 370 రద్దు తర్వాత పూర్తిగా అమల్లోకి రాజ్యాంగం

- డెహ్రాడూన్ పర్యటనలో ప్రధాని మోదీ
- దిల్లీ, డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్ ప్రారంభం
- చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమల్లో జాప్యం జరగడానికి వీల్లేదు
- ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలించింది
- హరిద్వార్‌లో జరగనున్న కుంభమేళా సందర్భంగా ఉత్తరాఖండ్‌ను శుభ్రంగా ఉంచాలని పిలుపు

## నారీ శక్తి వందన్ బిల్లుకు అందరూ

# మద్దతివ్వాలి

- రాజకీయ పార్టీల సీఎం లేఖ
- నారీ శక్తి వందన్ అధినియం మహిళా సాధికారతకు, దేశ ఉన్నతికి దోహదపడుతుందన్న చంద్రబాబు
- ప్రభుత్వం, పరిపాలన, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలి
- మహిళా రిజర్వేషన్లపై అంతా ఒకే స్వరం వినిపించాలి



**అమరావతి**

మహిళా శక్తికి చట్టబద్ధ గౌరవం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు తన వంతు చొరవ తీసుకున్నారు. 'నారీ శక్తి వందన్ అధినియం' బిల్లుకు దేశవ్యాప్తంగా ఏకగ్రీవ మద్దతు కూడగట్టాలని రాష్ట్రంలోని అన్ని పార్టీలకు లేఖలు రాశారు. ప్రభుత్వం, పరిపాలన, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమ న్నారు. చారిత్రాత్మక ఘట్టంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 2029 ఎన్నికల నుంచే మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా తీసుకువస్తున్న 'నారీ శక్తి వందన్' చట్ట సవరణ బిల్లుకు మద్దతు పలకాలని లేఖలో కోరారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు నారీ శక్తి వందన్ అధినియంకు పార్ల మెంట్‌లో మద్దతివ్వాలని రాజకీయ పార్టీల అధ్యక్షులు, రాష్ట్రంలోని రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలకు సీఎం చంద్ర బాబు లేఖ రాశారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్, ఏపీసీసీ - మిగతా3లో

# తారెత్తిస్తున్న ఎండలు, వడగాడ్పులు

-మొదటిపేజీ తరువాయి

45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని, 262 మండలాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. రేపు రాయలసీమ, కోస్తా జిల్లాల్లో 42-44 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యేందుకు అవకాశం ఉందని తెలిపారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా 46 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో 4 మండలాలు, విజయనగరం జిల్లాలో 19, పార్వతీపురం మన్యం జిల్లాలో 14, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1, పోలవరం జిల్లాలో 4, అనకాపల్లి జిల్లాలో 2, కాకినాడ జిల్లాలో 1, తూర్పుగోదావరి జిల్లాలో 1 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 73 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి**

వడగాడ్పుల తరుణంలో ఎండలో బయటకు వెళ్లేప్పుడు తలకి టోపి పెట్టుకోవాలని, తెలుపురంగు కాటన్ వస్త్రాలను ధరించాలని అధికారులు చెప్తున్నారు. కళ్ల రక్షణ కోసం సన్ గ్లాసెస్ ఉపయోగించాలని, చెవుల్లోకి వేడిగాలి వెళ్లకుండా జాగ్రత్త పడాలని, గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని అదే విధంగా నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.


నగరాల్లో పగటిపూట ప్రయాణించేవారు టోపీలు, మాస్కులు, మహిళలైతే ముఖానికి వస్త్రాలు రక్షణగా ధరిస్తున్నారు. ఇక విద్యార్థులు, ఉద్యోగులు, కూలీలు ఎండలోనే ప్రయాణిస్తున్నారు. కొందరు వేసవి నుంచి ఉపశమనం కోసం చలివేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. కొందరు కొబ్బరి బోండాలు, శీతల పానీయాల బళ్ల వద్దకు చేరుతున్నారు. భూతాపంతో ఎండలు ఎక్కువగా



ఉండే విజయవాడ వంటి ప్రాంతంలో అధిక ఉష్ణోగ్రతలు నగర వాసుల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వడదెబ్బ వల్ల నమోదైన కేసులు: ఎండలు, వడగాడ్పుల వల్ల వడదెబ్బలు తగిలే ప్రమాదం లేకపోలేదు. రాష్ట్రంలో 2023లో 833, 2024లో 4,444, 2025లో 5,154 చొప్పున వడదెబ్బ కేసులు నమోదయ్యాయి. 2025లో అత్యధికంగా ఏలూరు జిల్లాలో 1,284, కృష్ణా జిల్లాలో 1,214, విశాఖలో 1,089, కడపలో 325, పల్నాడు జిల్లాలో 268 చొప్పున వడదెబ్బ కేసుల నమోదయ్యాయి.

# మంత్రులపై చంద్రబాబు ఆగ్రహం
# కేబినెట్ మార్పు చేర్పుల సమీకరణాలు


**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులపై ప్రదర్శిస్తున్న అసహనం కేవలం పరిపాలనాపరమైన కోపమే కాకుండా, రాబోయే భారీ రాజకీయ మార్పులకు సంకేతంగా కనిపిస్తున్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. ముఖ్యంగా ఇటీవలి కేబినెట్ సమావేశంలో కేబినెట్ అజెండా మీడియాకు లీక్ అవ్వడంపై ఆయన స్పందించిన తీరు, మంత్రుల పనితీరుపై ఆయన ఇస్తున్న రేటింగ్స్.. త్వరలోనే ఏపీ మంత్రివర్గంలో మార్పుచేర్పులు ఉండబోతున్నాయనే అంచనాలను బలపరుస్తున్నాయి సచివాలయంలో జరిగిన కేబినెట్ భేటీలో, అజెండాలోని కీలక అంశాలు అధికారికంగా వెల్లడించక ముందే మీడియాలో రావడంపై చంద్రబాబు తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన దివంగత ఎన్టీఆర్ హయాంలో జరిగిన ఒక సంఘటనను గుర్తుచేశారు. బడ్జెట్ వివరాలు లీక్ అయినందుకు ఎన్టీఆర్ మొత్తం మంత్రివర్గాన్నే రద్దు చేసిన ఉదంతాన్ని ప్రస్తావిస్తూ.. గోప్యత పాటించలేని మంత్రులు ఉంటే ఎంత, లేకపోతే ఎంత అని నిలదీశారు. ఇది మంత్రులకు ఇచ్చిన ఆఖరి హెచ్చరికగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తోంది . సాధారణంగా చంద్రబాబు తన గత అనుభవాల దృష్ట్యా, ప్రభుత్వం సగం కాలం పూర్తి చేసుకునే సమయానికి మంత్రుల పనితీరుపై ఒక సమగ్ర నివేదిక సిద్ధం చేస్తారు. ప్రస్తుతం మంత్రుల గ్రాఫ్, ప్రజల్లో వారి ఇమేజ్, శాఖలపై పట్టు వంటి అంశాలను ఆయన నిశితంగా గమనిస్తున్నారు. ఎవరైతే ఆశించిన స్థాయిలో పని చేయడం లేదో, వారిని తప్పించి కొత్త రక్తానికి అవకాశం ఇవ్వాలనే ఆలోచనలో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది.రాబోయే మూడు నాలుగు నెలల్లో ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలను సెమీఫైనల్స్‌గా భావిస్తున్న బాబు, పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేసేందుకు సమర్థులైన నేతలకు మంత్రి పదవులు ఇవ్వాలని భావిస్తున్నారు. కేబినెట్ అజెండాను కూడా ముందస్తుగా



చదువుకోకుండా వస్తున్న మంత్రులపై ఆయన అసంతృప్తిగా ఉన్నారు. ఎన్నికల సమయానికి ప్రజల్లో మంచి మైలేజ్ ఉన్న నేతలతో కూడిన కొత్త టీమ్ ను రంగంలోకి దించే అవకాశం ఉంది.అజెండా కాపీలు ఎవరు లీక్ చేస్తున్నారో, ఏ మంత్రులు మీడియా ప్రతినిధులతో అతిగా సాన్నిహిత్యం నెరుపుతున్నారో తనకు తెలుసని చంద్రబాబు సంకేతాలిచ్చారు. ఇది మంత్రులలో ఒక రకమైన భయాన్ని కల్పించింది. కేవలం లీకులే కాకుండా, శాఖా పరమైన నిర్ణయాల్లో జాప్యం, కేంద్ర పథకాల అమలులో నిర్లక్ష్యం వంటివి కూడా బాబు అసహనానికి కారణమయ్యాయి.ఈసారి మంత్రివర్గ మార్పుల్లో నారా లోకేష్ మార్క్, అలాగే కూటమి ధర్మం ప్రకారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనలు కూడా కీలకం కానున్నాయి. యువ నేతలకు ప్రాధాన్యత పెంచడం, సామాజిక సమీకరణాలను సమతుల్యం చేయడం ముఖ్యంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో వంటి అంశాల ఆధారంగా కొత్త మంత్రుల ఎంపిక ఉండవచ్చు. పనితీరు బాలేని సీనియర్లను పార్టీ బాధ్యతలకు పరిమితం చేసి, చురుకైన వారిని కేబినెట్‌లోకి తీసుకునే అవకాశం మెండుగా ఉంది. చంద్రబాబు సీరియస్ లుక్ వెనుక ఒక పెద్ద క్లీనింగ్ ప్రాసెస్ దాగి ఉందని అర్థమవుతోంది. పరిపాలనలో క్రమశిక్షణ తప్పితే ఎంతటి వారినైనా తప్పిస్తాననే సందేశాన్ని ఆయన బలంగా పంపారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోపే లేదా రెండేళ్ల పాలన ముగిసిన వెంటనే ఏపీ కేబినెట్‌లో భారీ మార్పులు జరగడం దాదాపు ఖాయమని చెప్పవచ్చు.

# ఏపీలో కొత్తగా మరో 30 ఇండస్ట్రియల్ క్లస్టర్లు

**కడప :** ఏపీ ప్రభుత్వం మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట కొత్తగా మరో 30 ఇండస్ట్రియల్ క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. గతంలో 20 కస్టర్లు ఏర్పాటు చేయగా.. వాటికి తోడు మరో 30 కలిపి మొత్తం 50 రానున్నాయి. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనల్ని కేంద్రానికి కూడా పంపింది. ఇప్పటికే ఆయా జిల్లాల్లో భూముల్ని కూడా గుర్తించారు అధికారులు.ఆంధ్రప్రదేశ్ మీదుగా కేంద్రం మూడు ఇండస్ట్రియల్ కారిడార్లను అభివృద్ధి చేస్తోంది. విశాఖపట్నం-చెన్నై, చెన్నై-బెంగళూరు, హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లు ఉన్నాయి. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ మొదటి దశ పనులు ముగింపు దశకు చేరాయి. చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలో తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో నోడ్‌లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. హైదరాబద్-బెంగళూరు కారిడార్ పరిధిలోని అనంతపురం, కర్నూలు జిల్లాలో పారిశ్రామిక నోడ్‌లను అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే ఈ మూడు కారిడార్ల వెంట 20 ఇండస్ట్రియల్ కస్టర్లను ప్రభుత్వం అభివృద్ధం చేసింది. వీటితో పాటుగా మరో 30 క్లస్టర్లను అభివృద్ధి చేయాలని టార్గెట్ పెట్టుకుంది.ఈ మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట 30 ఇండస్ట్రియల్ కస్లర్టలను అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న 20 క్లస్టర్లకు ఈ 30 కలిపితే 50 క్లస్టర్లు అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు. కొత్తగా తెరపైకి తీసుకొచ్చిన ఈ 30 క్లస్టర్ల కోసం అధికారులు దాదాపు 1.31 లక్షల ఎకరాల భూమిని కూడా గుర్తించినట్లు తెలుస్తోంది. ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన క్లస్టర్లు.. శ్రీకాకుళం జిల్లాలో 2, విశాఖపట్నం జిల్లాలో 4, కృష్ణాలో 1, గుంటూరు జిల్లాలో 1, నెల్లూరు జిల్లాలో 3, తిరుపతి జిల్లాలో 5, చిత్తూరు జిల్లాలో 4, అనంతపురం జిల్లాలో 3, శ్రీసత్యసాయి జిల్లాలో 1, కడప జిల్లాలో 3, కర్నూలు జిల్లాలో 1, ప్రకాశం జిల్లాలో 2 ఉన్నాయి. ఈ ఇండస్ట్రియల్ క్లస్టర్లను పొరుగు రాష్ట్రాల్లోని ప్రధాన రాష్ట్రాలకు కనెక్ట్ చేసేలా ప్లాన్ చేస్తోంది.రాష్ట్రంలో ఈ మూడు



ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట దాదాపు 74,583 ఎకరాల ముంపు భూముల్ని గుర్తించి వాటిలో 27వేల ఎకరాలను సేకరించారు. తీర ప్రాంతం వెంట దాదాపు 56,608 ఎకరాలు అందుబాటులో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది.. ఇప్పటికే 36వేల434 ఎకరాలను సేకరించింది. ముంపు ప్రాంతాల్లో 15.. తీర ప్రాంతం వెంట మరో 15 క్లస్టర్లు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ భూముల్ని ఇండస్ట్రియల్ క్లస్టర్ల కోసం ఉపయోగించుకోవాలని భావిస్తున్నారు. ప్రధానంగా మారిటైంకు సంబంధించిన పరిశ్రమల్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ క్లస్టర్ల ఏర్పాటుపై ప్రతిపాదనల్ని కేంద్రానికి పంపారు.. కేంద్రం అవసరమైన నిధులు కేటాయించనుండగా.. కొంత వాటాను ఏపీ ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది.

## నారీ శక్తి వందన్ బిల్లుకు అందరూ మద్దతివ్వాలి

-మొదటిపేజీ తరువాయి

అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుకు ముఖ్యమంత్రి లేఖలు రాశారు.

**'నారీ శక్తి వందన్ అధినియం'**

మహిళలకు పార్లమెంట్, విధాన సభల్లో మూడో వంతు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాని మోదీ సంకల్పాన్ని బలపరుద్దామని సీఎం విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు ప్రవేశపెట్టే ఈ నెల 16వ తేదీ భారత ప్రజాస్వామ్యంలో చారిత్రక ఘట్టమని లేఖలో పేర్కొన్నారు. 'నారీ శక్తి వందన్ అధినియం' మహిళా సాధికారతతో పాటు దేశ ఉన్నతికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. భరతమాతను పూజించే దేశంగా నారీ శక్తికి వందనం పలుకుదామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

**'మహిళా రిజర్వేషన్లపై అంతా ఒకే స్వరం వినిపించాలి'**

ఎక్కడ మహిళలను గౌరవిస్తారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని భారతీయ ధర్మం చెబుతోందన్న సీఎం దీనికి నిదర్శనమే 'నారీ శక్తి వందన్ అధినియం' అన్నారు. చట్టసభల్లో ఆడబిడ్డలకు 33 శాతం రిజర్వేషన్లు 2029 నుంచే అమల్లోకి వచ్చేలా చట్ట సవరణకు కేంద్రం సంకల్పించిందని వివరించారు. మహిళా రిజర్వేషన్లపై అంతా ఒకే స్వరం వినిపించాలని ఆడబిడ్డల తరఫున బాధ్యతతో లేఖ రాస్తున్నట్లు సీఎం తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు, పార్లమెంట్ సభ్యులు ఏకగ్రీవంగా బిల్లుకు మద్దతు పలకాల్సిన అవసరం ఉందన్నారు. మన ఇంటి ఆడబిడ్డలను, మన దేశ మహిళలను గౌరవించుకునే ఈ అవకాశాన్ని మనందరం అదృష్టంగా భావిద్దామన్నారు. ఈ పవిత్ర ఘట్టంలో భాగస్వామ్యమయ్యే సందర్భాన్ని ఎవరూ వదులుకోవద్దని పిలుపునిచ్చారు.

చారిత్రాత్మక నిర్ణయం: భరతమాతను పూజించే దేశంగా నారీ శక్తికి వందనం పలికే గొప్ప క్షణాలకు 140 కోట్ల మంది భారతీయులు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ చట్టం రాజకీయాలకు అతీతం ఇది దేశ గౌరవానికి చెందిన విషయమని తెలిపారు. ప్రతీ పార్టీ, ప్రతీ ఎంపీ ఈ చారిత్రాత్మక నిర్ణయంలో తమ ముద్ర వేయాలని ఆకాంక్షించారు.

## ఈ ఏడాది వర్షాలు తక్కువే!

-మొదటిపేజీ తరువాయి

అంచనా 1971-2020 మధ్య కాలంలో దేశ సగటు వర్షపాతం 87 సెం.మీ.గా ఉంది. ఈ ఏడాది వర్షపాతం ఇందులో 90 నుంచి 95 శాతం మధ్య (సాధారణం కంటే తక్కువ) నమోదయ్యే అవకాశం ఎక్కువగా ఉందని ×వీణ అంచనా వేసింది. ప్రస్తుతం పసిఫిక్ మహాసముద్రంలో బలహీన ఎల్?నినో పరిస్థితులు తటస్థ స్థితికి మారుతున్నాయని అయితే రుతుపవన కాలంలో ఎల్?నినో పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇది సాధారణంగా వర్షాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. హిందూ మహాసముద్రంలో ప్రస్తుతం తటస్థ పరిస్థితులు ఉన్నప్పటికీ, సీజన్ ముగిసే సమయానికి 'పాజిటివ్ ఐఓడీ' ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ మోడల్స్ సూచిస్తున్నాయి.

దేశంలోని మెజారిటీ ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నప్పటికీ, ఈశాన్య, వాయువ్య ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. నైరుతి రుతుపవనాల గమనానికి సంబంధించి మరిన్ని ఖచ్చితమైన వివరాలతో కూడిన రెండో విడత అంచనాలను మే చివరి వారంలో విడుదల చేస్తామని వాతావరణ శాఖ తెలిపింది. అప్పుడు ప్రాంతాల వారీగా వర్షపాత వివరాలను వెల్లడించనున్నారు. తారెత్తిస్తున్న ఎండలు, వడగాడ్పులు: ఇదిలా ఉండగా రాష్ట్రంలో రోజురోజుకీ ఎండలు, వడగాడ్పులు తారెత్తిస్తున్నాయి. ఉదయం 10 గంటలు దాటిందంటే ప్రజల ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు భయపడతున్నారు. ఎండ తీవ్రత, వడగాల్పులు, ఉక్కపోత పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వడగాడ్పుల తరుణంలో ఎండలో బయటకు వెళ్లేప్పుడు తలకి టోపి పెట్టుకోవాలని, తెలుపురంగు కాటన్ వస్త్రాలను ధరించాలని అధికారులు చెప్తున్నారు. కళ్ల రక్షణ కోసం సన్ గ్లాసెస్ ఉపయోగించాలని, చెవుల్లోకి వేడిగాలి వెళ్లకుండా జాగ్రత్త పడాలని, గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని అంటున్నారు. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

## 45 లక్షల మందికి క్వాంటం.. ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ

-మొదటిపేజీ తరువాయి



మాట్లాడుతూ..'ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత మొట్టమొదటి క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీని ప్రారంభించటం సంతోషంగా ఉంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలీటీ, మేథాటవర్స్‌లో 1 క్యూ పేరిట మరో క్వాంటం సిస్టం ఏర్పాటు చేశారు. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాను. క్వాంటం సైన్స్ వంద ఏళ్లు పూర్తైన సందర్భంగా ప్రపంచ క్వాంటం దినోత్సవం రోజున దీన్ని సాకారం చేసుకుని చరిత్ర సష్టించాం. విజ్ఞానమే సామాజిక ప్రగతికి చిహ్నం అని చెప్పిన అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకుని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభించుకున్నాం. క్వాంటం టెక్నాలజీని పరిశోధకులకు, కంపెనీలకు, విద్యార్థులకు అందుబాటులో ఉంచేలా ఈ టెస్ట్ బెడ్‌లను ఏర్పాటు చేయటంపై అందరికీ అభినందనలు. భారత తొలి ఓపెన్--యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీలతో పాటు అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తోన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. ఏక్యూవీ ని వేగంగా పూర్తి చేయటంలో సహకరిస్తున్న కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాండికర్‌కు ధన్యవాదాలు. అమరావతిలో ప్రారంభమైన 1ఎస్ ,1 క్యూ క్వాంటం హార్డ్‌వేర్ టెస్ట్‌బెడ్స్ క్వాంటం ఉపకరణాలను పరీక్షించడానికి, సర్టిఫై చేయడానికి కీలకం. దేశంలోని తొలి క్వాంటం కంప్యూటర్లకు ఆంధ్రప్రదేశ్ వేదిక అయినందుకు గర్విస్తున్నాను. ఐటీ రంగంలో కీలక పాత్ర పోషించిన తెలుగు గడ్డ ఇప్పుడు క్వాంటం టెక్నాలజీకి వేదికగా మారటం సంతోషదాయకం" అని ముఖ్యమంత్రి అన్నారు.

## కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

-మొదటిపేజీ తరువాయి

ప్రధానంగా నిడదవోలు నియోజకవర్గంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి శాఖల ద్వారా జరుగుతున్న అభివద్ధి వివరాలపై సమీక్షించారన్నారు..అదే విధంగా గోదావరి పుష్కరాల నిర్వహణపై దిశానిర్దేశం చేసినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా ఉత్సవానికి సుమారు 10 కోట్ల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని అంచనా వేశామని, భక్తుల సౌకర్యాలకు, భద్రతకు పెద్దపీట వేయాలని భావించినట్లు వెల్లడించారు. రాజమహేంద్రవరంతో పాటు గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ఘాట్ల ఆధునీకరణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. భక్తుల కోసం ప్రత్యేక వసతులు, మంచినీరు, పారిశుద్ధ్యం మరియు విశ్రాంతి గదుల ఏర్పాటుపై ప్రత్యేక దష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. కోట్లాదిగా తరలివచ్చే భక్తుల భద్రతకు పెద్దపీట వేయాలని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర కార్యాచరణను సిద్ధం చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారని వివరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భక్తుల రద్దీని క్రమబద్ధీకరించనున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. అదేవిధంగా నిడదవోలు నియోజకవర్గంలో గ్రామీణ అభివద్ధి, పంచాయితీ రాజ్ శాఖ ద్వారా పలు పనులు చేపట్టినట్లు, వాటి పురోగతిని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు వివరించినట్లు మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ క్రమంలో నిడదవోలు అభివద్ధికి సహకరిస్తున్నందుకు డిప్యూటీ సీఎం కి మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 14

నవ భారత రాజ్యాంగ నిర్మాత భరత రత్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 135 వ జన్మదిన వేడుకలుమహా జననేత పద్మశ్రీ మాదిగ మందకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారము సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు గ్రామంలో స్థానికశీగా మాదిగ పల్లెలో కోలాటం ఆడుతూ అంగరంగ వైభవంగా డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలు జరిగాయి. కొమ్ము నాగేశ్వరరావు చరణ్ కుమార్ ముఖ్యంగా గ్రామంలో ఉన్న చిన్నపిల్లలు మరియు యువతకు చదువు యొక్కప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యావంతులైతే సమాజంలో ఏ విధంగా గౌరవ మర్యాదలు అందుతాయో చైతన్యపరుస్తూ జాతిని ఉద్దేశించి డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రను గ్రామంలో సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి తెలియజేశారుసింహాద్రిపురం మండలం లోని దళిత నాయకులు, కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు మహిళలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి కొమ్ము నాగేశ్వరావు పులివెందుల నియోజకవర్గం ఎమ్మార్పీఎస్, సమన్వయకర్తలిసాకే చరణ్ కుమార్, పులివెందుల నియోజకవర్గ ఇంచార్జి బందెల హరినాథ్ సింహాద్రిపురం మండల అధ్యక్షులుడ ఇంచార్జి,అంకాలమ్మ గూడూరు ఎంఆర్పిఎస్ గ్రామ కమిటీ తదితరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



వేముల కదిలించే వార్త ఏప్రిల్ 14

భారత రాజ్యాంగ నిర్మాత, జ్ఞాన శిఖరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా వేముల మండలం గొందిపల్లె గ్రామపంచాయతీ కార్యాలయంలో, గ్రామస్తులు మరియు పంచాయతీ స్పెషలాఫీసర్ కృష్ణయ్య మరియు పంచాయతీ సెక్రెటరీ అనిల్ తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. అనంతరం గ్రామ సమస్యలపై గ్రామస్తులతో కలిసి గ్రామసభ కార్యక్రమంలో తెలుగు యువత మండల కార్యదర్శి లోకేపల్లి మల్లికార్జురెడ్డి, నాగభూషణ్ రెడ్డి, దయ్యం రామ సుధాకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రమణారెడ్డి, వసదేవ రెడ్డి, గడ్డం తిరుపలు, ప్రసాద్, సోమేశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగినది.

## అగ్ని జ్ఞాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలు.

### - అగ్నిమాపక కేంద్ర అధికారి బి.శివరాం రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 14

వేంపల్లె అగ్నిమాపక కేంద్రములో జరిగిన అగ్నిమాపక వారోత్సవాలు లో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలు ఆర్పించిన అమరవీరులను స్మరించుకొని వారికీ రెండు నిమిషములు మౌనము పాటించాలని అగ్నిమాపక కేంద్రాధికారి బి శివరాంరెడ్డి సూచించారు.దీంతోపాటు బి .ర్ .అంబేద్కర్ 136 వ జయంతి కార్యక్రమాన్ని వేంపల్లె అగ్నిమాపక కేంద్రమునందు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆథితిగ రాజ్యసభ మాజీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డా. నర్రెరెడ్డి . తులసిరెడ్డి మరియు ఉషా కిరణ్ స్కూల్, అధినేత బి . స్ . రమణారెడ్డి మరియు శ్లోకా స్కూల్ వేంపల్లి అధినేత బి . నవనీశ్వరరెడ్డి, టిడిపి నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి ( దిల్ మాంగే ) చేత సురక్షిత పాటశాలలు , సురక్షితమైన ఆసుపత్రులు మరియు అగ్నిమాపక భద్రతపై సృహ ఉన్న సమాజం మంటలను నివారించడానికి కలిసి పని చేస్తాయి. అనే నినాదంతో కూడిన కర పత్రాలను మరియు వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించడమైనది అని తెలియజేశారు. అంతే కాకుండా వేసవి కాలంలో అగ్ని ప్రమదాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎటువంటి అగ్ని ప్రమాదాలు సంభవించిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 101 మరియు వేంపల్లె ఫైర్ స్టేషన్ నెంబర్ 9441768101 మరియు ఫైర్ ఆఫీసర్ నెంబర్ : 8977728628 ను సంప్రదించాలని తెలిపారు. అలాగే వారం రోజుల పాటు అనగా ఏప్రిల్ 14 రెండు 20 వరకు వేంపల్లె టౌన్ నందు వివిధ కార్యక్రమలు నిర్వహిస్తామని వేంపల్లె అగ్ని మాపక అధికారులు మరియు సిబ్బంది తెలిపారు. ఈ అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభ కార్యక్రమానికి మీడియా మిత్రులు, అగ్నిమాపక సిబ్బంది మరియు ప్రజలు పాల్గొనినారన్నారు ప్రారంభ కార్యక్రమానికి వేంపల్లె అగ్నిమాపక కేంద్రానికి ముఖ్య ఆథితిగ వచ్చిన రాజ్యసభ మాజీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డా. నర్రరెడ్డి . తులసిరెడ్డి చేత ఒక మొక్క ను నాటించడమైనది అని తెలియజేశారు.

## డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా శ్రీ చైతన్య హై స్కూల్‌లో ఘన నివాళులు.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 14 భారత రాజ్యాంగ నిర్మాత, మహానీయుడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా వేంపల్లిలోని శ్రీ చైతన్య హై స్కూల్‌లో ఘన నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ బి. చక్రపాణిరెడ్డి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత విశేషాలు, వారి త్యాగాలు, భారత రాజ్యాంగ నిర్మాణంలో వారి కీలక పాత్రను విద్యార్థులకు వివరించారు.అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యత గురించి చెప్పిన విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలనీ, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్య మరియు క్రమశిక్షణ జీవితం లో ఎటువంటివారినైనా అత్యన్నత స్థాయికి చేరుస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# తూగుట్ల మధు సేవలు అభినందనీయం

### సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 14 పులివెందల పట్నంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో శ్రీరామ హాల్ రోడ్డు వెళ్లే మార్గంలో గత కొంతకాలం నుంచి రోడ్డు పక్కన గుంతలు ఏర్పడ్డాయి, దీనికి సంబంధించి ఎంతోమంది వాహనదారులు ,ఆ మార్గం గుండా వెళ్లేటప్పుడు గుంతలు ఉండడంతో కింద పడుతూ ఉండేవారు, కొంతమంది వాహనదారులు ఈ విధంగా ఇబ్బంది పడుతున్నామని తెదేపా రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తూ గుట్ల మధు దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన మంగళవారం తన సొంత నిధులతో స్వయంగా ఆయన దగ్గర ఉండిరోడ్డుకు ఉన్న గుంతలకు మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా అటు వెళ్తున్న వాహనదారులు పాదచారులు వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ తూగుట్ల మధుసూదన్ రెడ్డి సేవలు అభినందనీయమని తెలియజేస్తూ,ప్రజా సేవలకు, ప్రజా సమస్యలకు ముందుండే నాయకుడని అభివర్ణిస్తూ , సేవలు చేసే వారికి పదవులతో పనిలేదని ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తారని అన్నారు.

# న్యాయవాదుల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### - బడుగు, బలహీనవర్గాల ఆరాధ్య దైవం అంబేద్కర్

### - న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు తులసీరామ్



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 14. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డు నందు గల కోర్టు ఆవరణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు తులసి రామ్, తోటి న్యాయవాదులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాది తులసి రామ్, మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు అపారమని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి మహత్తర విలువలను స్థాపించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. అంబేద్కర్ విద్యనే శక్తిగా భావించి, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఆయన నిరంతరం పోరాడారని వివరించారు. ఆయన చూపిన మార్గం యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యతోనే వ్యక్తిగతంగా మరియు సామాజికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రామ్మోహన్, నరసింహారెడ్డి, లక్ష్మీ నరసింహులు, ప్రతాప్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, కిషోర్ రెడ్డి, సతీష్, మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# భావితరాలకు స్ఫూర్తి అంబేద్కర్

### - ఆర్టీసీ గ్యారేజ్ లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 14

భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం పులివెందుల ఏపీఎస్ ఆర్టీసీ గ్యారేజీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్, ఎస్విఐ కులయప్ప, సిబ్బంది హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భావితరాలకు స్ఫూర్తి అని,అన్నగారిన వర్గాలకు కాకుండా భారత దేశంలో కుల మత భేద వర్గ వర్ణ భేదాభిప్రాయాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమాంతరంగా ఓటు హక్కును కల్పించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి సి గుజ్జారమ్మ, సరస్వతి, లావణ్య, యూనియన్ నాయకులు ఎం ఎం రెడ్డి, యు ఆర్ సి రెడ్డి, సి పి రెడ్డి, ఎడిసి విసికె రెడ్డి, ఆర్ ఎం ఎస్ రెడ్డి, అసోసియేన్ నాయకులు డి వై రత్నం, నీలయ, మధు, ఎల్ ఆర్ ఆంజనేయులు, బిసి నాయకులు, వై వీరయ్య పివి నారాయణ ,చిన్నప్ప, రవి, పెయింటర్ దాసు, మధు, అధ్యక్షులు ,ఏ రామాంజనేయులు, మురళి, ఎం జీ రెడ్డి, కె ఆర్ మోహన్, విజిలెన్స్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .

# రాజ్యాంగ నిర్మాతకు రాజకీయ రంగులు పులమడం సరికాదు

### - అంబేద్కర్ అందరివాడు, ఆయన్ని ఒక పార్టీకి పరిమితం చేయొద్దు

### - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించిన

### - టిడిపి ఇన్చార్జ్, బీటెక్ రవి





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 14

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు ఆయన్ని ఒక పార్టీకి పరిమితం చేయొద్దు అని,రాజ్యాంగ నిర్మాతకు రాజకీయ రంగులు పులమడం సరికాదు కాదని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించడానికి ఇక్కడికి రావడం జరిగింది. అంబేద్కర్ గురించి చెప్పాలంటే 75 ఏళ్ల క్రితమే భారతదేశ చట్టాలు, రాజ్యాంగం ఏ విధంగా ఉండాలి, ప్రజలకు పూర్తి స్వేచ్ఛ, భరోసా ఎలా లభిస్తుందో ఊహించి ఎప్పటికీ ఇబ్బంది లేని విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారు. ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో ప్రజలు ఎంతో స్వేచ్ఛాయుత వాతావరణంలో బతుకుతున్నారంటే దానికి కారణం అంబేద్కర్ ఆయన ఆలోచన విధానాన్ని, ఆశయాలను భవిష్యత్తు తరాలు కూడా అనుసరించాలని కోరుకుంటున్నాను. అయితే ఇక్కడ పోలీసులకు, అధికారులకు మేము ఒక విన్నపం చేస్తున్నాం. చిన్న చిన్న విషయాలే పెద్ద వివాదాలకు దారితీసే అవకాశం ఉంటుంది. అంబేద్కర్ దేశానికి సంబంధించిన వ్యక్తి, ఏదో ఒక పార్టీకి చెందిన వారు కాదు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు ఆయన విగ్రహం చుట్టూ పార్టీ ఫ్లెక్సీలు కట్టడం, జగన్ మరియు అవినాష్ రెడ్డి ఫోటోలు పెట్టడం సరైన పద్ధతి కాదు. దీనివల్ల మా కార్యకర్తలు ఆగ్రహానికి లోనై ఆ ఫ్లెక్సీలు తొలగిస్తే అది అనవసరమైన ఘర్షణలకు దారి తీస్తుంది. అంబేద్కర్ జయంతి రోజున అందరూ వచ్చి నివాళులర్పించేలా ఉండాలి కానీ, ఇలా పార్టీ రంగులు పులమడం సరికాదు. పోలీసు, మున్సిపల్ అధికారులు ఇటువంటి విషయాల్లో జోక్యం చేసుకుని భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలి. వైఎస్సార్సీపీ నాయకులు కూడా తమ అనుచరులకు ఈ విషయాలను వివరించి శాంతియుత వాతావరణానికి సహకరించాలని కోరుతున్నానులిరాజ్యాంగ నిర్మాతకు రాజకీయ రంగులు పులమడం సరికాదు అంబేద్కర్ అందరివాడు, ఆయన్ని ఒక పార్టీకి పరిమితం చేయొద్దు బీటెక్ రవి సూచించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం పులివెందులలోని ఆర్టిసి బస్టాండ్ వద్ద ఉన్నడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ అంబేద్కర్ గురించి చెప్పాలంటే 75 ఏళ్ల క్రితమే భారతదేశ చట్టాలు, రాజ్యాంగం ఏ విధంగా ఉండాలి, ప్రజలకు పూర్తి స్వేచ్ఛ, భరోసా ఎలా లభిస్తుందో ఊహించి ఎప్పటికీ ఇబ్బంది లేని విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారు. ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో ప్రజలు ఎంతో స్వేచ్ఛాయుత వాతావరణంలో బతుకుతున్నారంటే దానికి కారణం అంబేద్కర్ ఆయన ఆలోచన విధానాన్ని, ఆశయాలను భవిష్యత్తు తరాలు కూడా అనుసరించాలని కోరుకుంటున్నాను. తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటం తో విద్యార్థుల భారీ ర్యాలీ

### - ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### - తరాలు మారినా చెరగని సంతకం. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

### - ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 14

పులివెందుల పట్టణం లోని పాత సత్రం పాఠశాలలో పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశాలకు ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం చే నిర్వహిస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత కోచింగ్ నందు రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతిడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం వెంకట నారాయణ, విజయానందన్ రెడ్డి, సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉచిత కోచింగ్ విద్యార్థులు పాత సత్రం పాఠశాల నుండి పూల అంగళ్ళ కూడలి వరకు అంబేద్కర్ చిత్ర పటం తో ఊరేగింపు గా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానేతగా ఆయన సేవలు అపారమైనవి. సమానత్వం, విద్య, దళితుల అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గం ఇప్పటికీ అందరికీ ప్రేరణగా నిలుస్తోంది.ఆయన పేరు వినగానే మనకు రాజ్యాంగం, సమానత్వం, న్యాయం అనే మాటలు గుర్తుకు వస్తాయి. అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు కాదు, ఒక ఆలోచన, ఒక మార్గం, ఒక ప్రేరణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం బృందం ఉచిత ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే మన కూటమి కర్తవ్యం

## - ప్రజా దర్బార్లో టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 14

ప్రజా సమస్యల పరిష్కారమే మన కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం చేయడమే ప్రధాన బాధ్యత అని పులివెందుల టిడిపి ఇన్చార్జ్బీటెక్ రవి పేర్కొన్నారు.మంగళవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి ప్రజాదర్బార్" నిర్వహించారు. వాటిలో భాగంగా ముందుగా కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరిని బిటెక్ రవి ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరంనియోజకవర్గం నుంచి వచ్చిన ప్రజల వినతులు, అభ్యర్థనలు స్వయంగా విని, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను బిటెక్ రవి ఆదేశించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం చేయడం తన ప్రధాన బాధ్యత అని , అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలని, పులివెందుల నియోజకవర్గ పరిధిలో ఏ సమస్య తలెత్తిన అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామనిబిటెక్ రవి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

## - భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 14

పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం డా"బి. ఆర్. అంబేద్కర్ 135 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ సి.ముని కుమార్ అధ్యక్షతన అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. 1891 ఏప్రిల్ 14న జన్మించిన అంబేద్కర్ తన జీవితాన్ని అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితం చేసి, విద్యను ఆయుధంగా తీసుకుని ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించారని పేర్కొన్నారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన చేసిన సేవలు అపారమని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించే విధంగా చట్టాలను రూపొందించారని వివరించారు. సమాజంలో మహిళల హక్కుల పరిరక్షణకు కూడా విశేషంగా కృషి చేశారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సర్వ మానవాళి సమానత్వానికి కృషి కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## - జేఎన్టీయూ కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు




పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 14 పులివెందులలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను పరిపాలన భవనంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. విష్ణువర్ధన్ , వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే. శేష మహేశ్వరమ్మ హ్యుమానిటీస్ అండ్ సోషియల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ ఎం. సాంబయ్య మరియు సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.భారత రాజ్యాంగ పితామహుడు, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛలకు పునాది వేసిన మహామేధావి, నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు. సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన ఆయన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.స్వాతంత్ర్యం అనంతరం దేశాన్ని సక్రమ మార్గంలో నడిపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని వక్తలు పేర్కొన్నారు. తొలి న్యాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించారు.రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటీ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు అపూర్వమని, చదువు ద్వారా చైతన్యాన్ని, రాజ్యాంగం ద్వారా హక్కులను, మానవత్వాన్ని అందించిన మహానాయకుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నవభారత నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ యావత్తు ప్రపంచానికే ఆదర్శప్రాయం

## - ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 14

నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్. అంబేద్కర్ యావత్ ప్రపంచానికి ఆదర్శమని మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారంపులివెందుల పట్టణ పరిధిలోని పాత ఆర్టీసీ ఆర్టీసీ బస్ స్టాండ్ వద్దగల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కోడి రమణ, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ, కో ఆప్షన్ చంద్రమౌళి, కోలా భాస్కర్, బ్యాటరీ ప్రసాద్,లచేతులమీదుగా నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలోజీవిస్తున్నారంటే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యావత్తు ప్రపంచానికే ఆదర్శప్రాయమని అన్నారు. నవభారత నిర్మాణంలో డా. బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైనద న్నారు. ప్రపంచానికే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని రచించిన ఆయన అపార మేధావి, విద్యావంతులు అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ త్యాగానికి, కృషికి, మొండి పట్టుదలకు, నిజాయితీకి, నిబద్ధతకు, చిత్తశుద్ధికి, క్రమశిక్షణకు, అకుంఠిత దీక్షాదక్షతకు.. నిదర్శనం అన్నారు.మంచి వ్యక్తిత్వం ఉన్న మహనీయల గురించి ఎన్ని రోజులు ప్రశంశించుకున్నా తరగనిది.డా.బి.ఆర్.అంబేద్కర్ మహోన్నత వ్యక్తిత్వం అన్నారు. అనంతరం అల్పాహారం ఏర్పాటు చేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోకోళ్ళభాస్కర్.రామయ్యగారి క్రిష్ణ మూర్తి. సూరి ,అగ్రహారం రవి.అంబకపల్లె అంజి వేప చెట్టు గోపాల్. చాగలేటి అర్జున్.బోడొల్ల కిషోర్ సుధాకర్.ముస్కిన్ వల్లి, కనక, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు. కొందరివాడు కాదు.

## - స్వయంకృషి,స్వీయ ప్రతిభకు నిలువెత్తు నిదర్శనం అంబేద్కర్.
## - రాజ్యాంగ పరిరక్షణ నేటి మన కర్తవ్యం.
## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.
## - మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 14

రాజ్యాంగ పరిరక్షణ నేటి ప్రతి భారతీయుని కర్తవ్యం అని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి,ధ్రువ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ డ్రాఫ్ట్ కమిటీ చైర్మన్,భారతరత్న,మహా మేధావి స్వర్గీయ అంబేద్కర్ స్వయంకృషి,స్వీయ ప్రతిభతో ఆ స్థాయికి చేరుకున్నారన్నారు. స్వయంకృషి,స్వీయ ప్రతిభతో ఒక సామాన్యుడు,మాన్యుడు అసామాన్యుడు కాగలడని అంబేద్కర్ నిరూపించాడన్నారు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం ఆయన కృషి చేశారు.కులాంతర వివాహాలను ప్రోత్సహించారు.స్వయంగా తానే శారదా కబీర్ అనే బ్రాహ్మణ స్త్రీని రెండవ వివాహం చేసుకొని కులాంతర వివాహాలను ప్రోత్సహించాడు. అంబేద్కర్ అందరివాడు. కానీ దురదృష్టవశాత్తు కొందరు పని కట్టుకొని ఆయనను కొందరి వాడిగా చేస్తున్నారు.ఇది అంబేద్కర్ ప్రతిష్టను తగ్గించడమే అవుతుందని తులసి రెడ్డి,ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామ్యవాదం, గణతంత్ర రాజ్యం,సర్వసత్తాక దేశం అనబడే ఐదు స్తంభాల మీద, న్యాయం,స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం అనబడే నాలుగు దూలాల మీద అంబేద్కర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ సౌధం నిర్మించబడింది. కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇన్నాళ్లు ఈ రాజ్యాంగ సౌధాన్ని కాపాడుతూ వచ్చాయి. కానీ దురదృష్టవశాత్తు ఇటీవల కాలంలో కేంద్రంలోని బిజెపి పాలనలో ఈ స్తంభాలు, దూలాలు బీటలు వారుతున్నాయి.ఇది ఇలాగే కొనసాగితే త్వరలో భారత రాజ్యాంగ సౌదం కూలిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రతి భారతీయుడు భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం అంబేద్కర్ సాక్షిగా అంకితం, పునరంకితం కావలసిన సమయం ఆసన్నమైందని తులసిరెడ్డి,ధ్రువ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంపల్లి మండలాధ్యక్షులు రామకృష్ణ,వేముల మండలాధ్యక్షులు వెంకటేష్, నాయకులు బద్రీనాథ్,వేమయ్య,రవీంద్రనాథ్ రెడ్డి, వేమ రాజా,వెంకటేష్,అమర్, ఉత్తన్న,వినయ్ తధీతరూలు పాల్గొన్నారు

# ఘనంగా అగ్నిమాపక దినోత్సవం.






వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 14

వేంపల్లె అగ్నిమాపక కేంద్రం అధికారి శివరామిరెడ్డి అధ్యక్షతన జాతీయ అగ్నిమాపక దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. 1944 ఏప్రిల్ 14వ తేదీన విధి నిర్వహణలో ముంబై నౌకాశ్రయంలో జరిగిన భారీ పేలుడులో అగ్నిప్రమాదంలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక సిబ్బంది సంస్మరణార్థం భారత ప్రభుత్వం ఏప్రిల్ 14వ తేదీని జాతీయ అగ్నిమాపక దినోత్సవం గా ప్రకటించిందని శివరాం రెడ్డి అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం దీని ప్రధాన ఉద్దేశం అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ నింగి, నేల, నీరు,నిప్పు,వాయువు ఈ ఐదింటిని పంచభూతాలు అంటారని అందులో నిప్పు లేక అగ్ని ఒకటి అని అన్నారు. అగ్నిని అదుపులో ఉంచుకుంటే వరం,అదుపుతప్పితే శాపం అన్నారు . వంట చేసుకోవడానికి ,నీటిని వేడి చేసుకోవడానికి, కాంతి కోసం, లోహాలను కరిగించడానికి ,యంత్రాలను నడపడానికి ,హోమాలు నిర్వహించడానికి, శవ దహనానికి ఇలా అనేక విధాలుగా అగ్ని లేక నిప్పు అవసరం ఉంటుంది.కానీ అదే సమయంలో అజాగ్రత్త వహిస్తే, అదుపు తప్పితే ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తుంది. గతంలో ఎండాకాలంలో తరచుగా వాములు కాలిపోవడం, గుడిసెలు కాలిపోవడం జరిగేదని, అగ్నిమాపక కేంద్రాల అవసరం వాటికోసం ఉండేదని అన్నారు.కానీ ఇటీవల కాలంలో గుడిసెలు,వాములు అగ్నికి ఆహుతి కావడం తగ్గిపోయాయి.కానీ అరటి తోటలు,మామిడి తోటలు అగ్నికి ఆహుతి కావడం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇళ్లల్లో, వంటగదుల్లో , కర్మాగారాల్లో పాఠశాలల్లో,ఆసుపత్రుల లో,షాపింగ్ మాల్స్ లో,గోడౌన్లలో, గిడ్డంగులలో, బస్సుల్లో అగ్నిప్రమాదాలు సంభవించడం ఎక్కువైందని అన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ ప్రమాదాల్లో చాలా వాటిని నివారించవచ్చని తులసి రెడ్డి అన్నారు. దీనికి ప్రజల్లో అవగాహన అవసరం. అందుకోసమే అగ్నిమాపక దినోత్సవాన్ని ఒకరోజు కాకుండా ఒక వారం రోజులపాటు అగ్నిమాపక వారోత్సవాలను జరపాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది . మొదటి రోజున అమరవీరులకు నివాళులర్పించడం, రెండవ రోజున కూడళ్లలో, మూడవ రోజున అపార్ట్ మెంటుల్లో, నాలుగో రోజున విద్యాసంస్థల్లో,5వ రోజున ఎల్పిజి గోడౌన్లలో, ఆరవ రోజున ఆసు పత్రులలో,ఏడవ రోజున వర్క్ షాప్ లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. వేంపల్లె అగ్నిమాపక సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడం పట్ల తులసి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంట్ రమణారెడ్డి, శ్లోకా పాఠశాల కరెస్పాండెంట్ నవనీశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మంగే ), కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,చాగలేటి వెంకటేశు నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి.

## - టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి.
## - విగ్రహానికి ఘన నివాళులు.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 14బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహానీయుడు డా.బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక నాల్గు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి అందరికీ సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అలాగే మహిళల చదువు, హక్కుల కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలకు అణుగుణంగా ప్రతి ఒక్కరూ స్పూర్తిగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు స్టేట్ మైనారిటీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్, వీరభద్ర, వేమకుమార్, మహమ్మద్, డక్కారమేష్,పూలబక్షు, మాబుషరీఫ, గిరి, కొండయ్య, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ జూనియర్ కళాశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.




వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 14

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వేంపల్లె పట్టణంలోని పాత గండి రోడ్డు నందు గల నారాయణ జూనియర్ కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టె నారాయణ రెడ్డి ఉపాధ్యాయ బృందంతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కొట్టె నారాయణరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు అపారమని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి మహత్తర విలువలను స్థాపించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. అంబేద్కర్ విద్యనే శక్తిగా భావించి, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఆయన నిరంతరం పోరాడారని వివరించారు. ఆయన చూపిన మార్గం యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యతోనే వ్యక్తిగతంగా మరియు సామాజికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని కొట్టె నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# ఆహార సాంకేతిక కళాశాలలో "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమం"

పులివెందుల రూరల్ కదిలించే వార్త ఏప్రిల్ 14

పులివెందుల లోని ఆహార సాంకేతిక కళాశాలలో "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమం" మంగళవారం ఏప్రిల్ 14 న జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు 'డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్' చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన లేకుండా దేశ ప్రగతి సాధ్యపడదని అంబేద్కర్ గారు విశ్వసించారన్నారు. ఏప్రిల్ 14వ తేదీని దేశవ్యాప్తంగా భారతరత్న డాక్టర్ అంబేద్కర్ జయంతిగా జరుపుకుంటున్నామని తెలిపి,భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో బాబాసాహెబ్ అంబేద్కర్ అత్యంత ముఖ్యమైన పాత్ర పోషించారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి కళాశాల విద్యార్థులు సవివరంగా మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కళాశాలలో ఏర్పాటు చేసిన సాహిత్య పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ చేతులు మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో



కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్, అరుణ, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ రాజేష్, డాక్టర్ జాకీర్ భాషా, కె. సుబ్బారెడ్డి, పీ.డి డాక్టర్ రాజశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేపి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**- వికలాంగుల కమ్యూనిటీ భవనంలో అంబేద్కర్ జయంతి వేడుకలు**

**- కేపి. ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోలా ప్రసాద్.**







పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 14అత్యంత నిరుపేద దళిత కుటుంబంలో జన్మించి, తన అసాధారణ ప్రతిభాపాటవాలతో 32 డిగ్రీలు సాధించి విద్యాధికుడిగా, తార్కికుడిగా , దార్శనికుడిగా,తన అపార మేధో సంపత్తితో భారత రాజ్యాంగ రచనాసంఘం అధ్యక్షుడిగా, మూడు సంవత్సరాలపాటు అహర్నిశలు శ్రమించి , వివిధ దేశాలను సందర్శించి అక్కడ రాజ్యాంగాలను అధ్యయనం చేసి, ఆనాటి భారతదేశ కాలమాన పరిస్థితులకు తగ్గట్టుగా వివిధ అంశాలను క్రోడీకరించి, మనదేశ ప్రజాస్వామ్య సౌధానికి మూలస్తంభమైన రాజ్యాంగాన్ని రచించి , చట్టబద్ధమైన పాలనకు శ్రీకారం చుట్టిన డాక్టర్ భీం రావ్ రాంజీ అంబేద్కర్ భరతమాత ముద్దు బిడ్డగా, భవిష్యత్ భారతావని దశాదిశా నిర్దేశకుడిగా, చిరస్మరణీయుడిగా అభివర్ణించవచ్చునని, నేడు దళితులు, బడుగు,బలహీన వర్గాలు అత్యున్నత స్థాయికి చేరుకుంటున్నారంటే , అది అంబేద్కర్ చలవేనని , ఆయన చూపిన మార్గాన్ని నేటితరం యువత అనుసరించి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కేపీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోలా ప్రసాద్ పేర్కొన్నారు.డా. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో జై భారత్ సేవాసంస్థ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా. కోలాప్రసాద్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు. జైభీమ్ జన్మదిన కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. అనంతరం వికలాంగులకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్ర మంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డా.ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రశాంత్, దేవిడ్, కృపరాజ్, ప్రకాష్, జై భారత్ సేవాసంస్థ అధ్యక్షులు ఓబులేసు, కార్యవర్గసభ్యులు బ్రాహ్మణపల్లి శ్రీనివాసులు, భాష, ఆచారి, టైలరింగ్ శిక్షకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# పులివెందులలో పోలీసుల మెరుపు దాడి -15 కిలోల గంజాయి స్వాధీనం..

**- 18 మంది నిందితుల అరెస్ట్..**

**- 110 లీటర్ల నాటు సారాయి పట్టివేత..**

**- కదిరి రింగ్ రోడ్ వద్ద గంజాయి రవాణా అడ్డగింత..**

**- గంజాయి కేసులో 10 మంది అరెస్ట్.**

**- నాటు సారా కేసులో 8 మంది అదుపులోకి..**

**- ప్రధాన నిందితుడు గొర్ల భారత్ యాదవ్‌కు పాత కేసుల లింక్.**

**- జైలు నుంచి బయటకు వచ్చి మళ్లీ గంజాయి వ్యాపారం ..**

**- వ నేరాలకు పాల్పడే వారి ఆస్తులు స్వాధీనం చేసుకుంటాం**

**- డ్రగ్స్, నాటు సారాయిపై కఠిన చర్యలు కొనసాగుతాయి..**

**- పట్టుబడ్డ వారిని రిమాండ్‌కు తరలింపు.**

**- పులివెందుల అర్బన్ పోలీసుల ప్రత్యేక ఆపరేషన్.**

**- జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్**





పులివెందుల కదిలించే వార్త క్రైమ్ ఏప్రిల్ 14

పులివెందులలో పోలీసులు భారీ ఆపరేషన్ నిర్వహించారు. గంజాయి మరియు నాటు సారాయి అక్రమ రవాణాపై దాడులు చేసి మొత్తం 18 మందిని అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు, పులివెందుల ఎస్ డి పి ఓ బి.మురళి ఆధ్వర్యంలో పులివెందుల అర్బన్ పోలీసులు ఈ ప్రత్యేక దాడులు చేపట్టారు. మంగళవారం ఉదయం కదిరి రింగ్ రోడ్ సమీపంలో గంజాయి రవాణా చేస్తున్న 10 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 15 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.అదే సమయంలో పులివెందుల పట్టణంలో నాటు సారాయి అమ్ముతున్న మరో 8 మందిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ మంగళవారం మీడియా కు తెలిపారు. పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ మంగళవారం మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కేసు వివరాలు వెల్లడించారు.అరెస్టు చేసిన వారి వద్ద నుంచి 110 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ప్రధాన నిందితుడు గొర్ల భరత్ యాదవ్‌కు పాత కేసులు ఉన్నట్లు, జైలు నుంచి విడుదలైన తర్వాత మళ్లీ ఈ వ్యాపారంలోకి దిగినట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడ్డ నిందితులను రిమాండ్‌కు తరలించనున్నట్లు ఎస్పీ ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ తెలిపారు. జిల్లాలో డ్రగ్స్, నాటు సారాయి అక్రమాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ కఠినంగా హెచ్చరించారు. వ్యవస్థీకృత నేరాలకు( ఆర్గనైజ్డ్ క్రైమ్ )పాల్పడే వారి ఆస్తులు స్వాధీనం చేసుకుంటాం ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గ పేర్కొన్నారు.ఆర్గనైజ్డ్ క్రైమ్ లో ప్రణాళిక ప్రకారం నేరం చేసి సంపాదించిన వారు, నేరంలో పాల్గొన్న వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటు సీరియస్ గా పరిగణించి కఠిన శిక్ష విధించేలా చట్టంలో పొందు పరిచారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి మురళి నాయక్ అర్బన్ సీఐ శ్రీరాం ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పులివెందుల మున్సిపల్ పోరులో కూటమి విజయమే లక్ష్యం:

**- ప్రతి వార్డులోనూ కూటమి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలి**

**- క్యాడర్ సమావేశంలో లో**

**- పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి**





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 14

పులివెందుల మున్సిపాలిటీలోని టీడీపీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి క్యాడర్ మిటింగ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పులివెందుల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు.ప్రతి వార్డులోనూ కూటమి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులందరూ సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికి చేరవేయడంలో కార్యకర్తలు సైనికుల్లా కదలాలనిపిలుపునిచ్చారు.క్షేత్రస్థాయిలో ఉన్న చిన్న చిన్న సమస్యలను వెనువెంటనే పరిష్కరించి, ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలని సూచించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నిలిచిపోయిన పనులను కూటమి ప్రభుత్వం వేగవంతం చేస్తోందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, కూటమి నాయకులు, అక్కులగారి విజయ్ కుమార్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు,ఎపి ఎడ్యుకేషన్ డైరెక్టర్ అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, తూగుట్ల మధుసూదన్ రెడ్డి, వైవి మల్లికార్జున రెడ్డి రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాష,నల్లాగారి భాస్కర్ రెడ్డి,గంగాధర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి(వెంకీ) రహంతుళ్ళ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# లారీ-బైక్ ఢీకొని యువకుడి మృతి

**- అంబులెన్స్ సకాలంలో అందక ప్రాణాలు కోల్పోయిన వైనం**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 14

పులివెందుల పట్టణంలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పట్టణ శివార్లలోని రింగ్ రోడ్డులో గల శ్రీ రంగనాథ స్వామి ఆలయం సమీపంలో వేగంగా వచ్చిన లారీ,ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న పృథ్వీ అనే వ్యక్తిని బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు పృద్వి తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో పడిపోయాడు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అయితే అంబులెన్స్ సర్వీస్ అందుబాటులో లేకపోవడంతో తీవ్ర జాప్యం జరిగింది.తీవ్ర గాయాలతో ప్రాణాల కోసం పోరాడిన ఆ యువకుడు, అంబులెన్స్ సకాలంలో రాకపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అంబులెన్స్ సేవలు సకాలంలో అందకపోవడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం మరియు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పెర్నపాడు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు




వేముల కదిలించే వార్త ఏప్రిల్ 14:

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా పెర్నపాడు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికిస్పెషల్ ఆఫీసర్ జిపి ఓబులేసు పూల మాల వేసి ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ జిపి ఓబులేసు మాట్లాడుతూ దేశానికి అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని సూచించారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన గౌరవం అని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో నీటి, వీధిలైట్లు,రోడ్ల సమస్యలు ఉంటే తమ వద్దకు తీసుకువస్తే వాటినే వెంటనే పరిష్కరిస్తానని స్పెషల్ ఆఫీసర్ జీపీ ఓబులేసు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు నాగేళ్ల అంకిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వీరయ్య, వ్యవసాయ అధికారి సురేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలబడే నిజమైన ప్రజానాయకుడు వైయస్ అవినాష్ రెడ్డి

**- జిల్లా సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముల్లా బిలాల్**



సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 14

మా నాయకుడు వైయస్ అవినాష్ రెడ్డి గురించి కొంతమంది తప్పు తప్పుగా మాట్లాడుతూ ఆయన మీద బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. మా నాయకుడు నిజాయితీ, నిబద్ధత, సేవాభావం కలిగిన గొప్ప ప్రజా ప్రతినిధి మా అవినాష్ రెడ్డి అనిజిల్లా సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముల్లా బిలాల్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజల హృదయాల్లో నిలిచే నాయకుడు భరోసా ఇచ్చే నాయకుడు నమ్మకం కలిగించే నాయకుడు ధైర్యం నింపే నాయకుడు ప్రజలతో ఎల్లప్పుడూ ఉంటూ, వారి కోసం అహర్నిశలు కృషి చేసే నిజమైన ప్రజానాయకుడు అవినాష్ రెడ్డి అని అన్నారు.ఎవరైనా సరే అలాంటి గొప్ప నాయకుడి గురించి మాట్లాడేముందు ఆలోచించి మాట్లాడండి అవినాష్ రెడ్డి ని ఏమైనా అంటే ఆయన అభిమానులం మేము ఊరుకోమ్ అని మండిపడ్డారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు రాష్ట్ర బిజెపి గుండాల గోపీనాథ్ రెడ్డి



తిరుపతి రూరల్ కదిలించే వార్త 14 ఏప్రిల్

తిరుపతిలోప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత దీ. =. అంబేద్కర్ జయంతి వేడుకలు తిరుపతిలో ఘనంగా నిర్వహించరు.ఈ సందర్భంగా తిరుపతి నగరంలోని కోమలమ్మా సత్రం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు దళిత ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని డాక్టర్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారుఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు గుండాల గోపీనాథ్, బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు ప్రసాద్, మనోజ్, బిజెపి సెంట్రల్ మండల అధ్యక్షుడు దీపక్ యాదవ్, ఉపాధ్యక్షుడు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, బిజెపి నార్త్ మండల అధ్యక్షుడు లోక ప్రభాకర్ నాయుడు, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎస్ మస్తాన్, తిరుపతి కొత్త వీధి కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ పాలక మండలి సభ్యులు పాటి బండ మురళి, బిజెపి సీనియర్ నాయకులు పురోహితుడు సురేష్ స్వామి, జనార్దన్ రెడ్డి, మిట్టపల్లి బ్రహ్మానందం రెడ్డి, దళిత మేధావుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## నగరపాలక సంస్థలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు. కమిషనర్



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 14 ఏప్రిల్ తిరుపతిలో నగరపాలక సంస్థ కార్యాలయం లో రాజ్యాంగనిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్ర పటానికి కమిషనర్ ఎన్.మౌర్య, అధికారులు పుష్పంజలి సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని తెలిపారు. సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వం, విద్య, శాంతిని నెలకొల్పేందుకు కృషి చేసిన మహోన్నత నాయకుడు అని కొనియాడారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం అందరికీ మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ శారదా దేవి, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, వెటర్నరీ ఆఫీసర్ గుణ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్య పొందండి సంఘటితమవండి పోరాడండి" అనే డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కి సందేశం నేటి యువతకు మార్గదర్శకం చీర్ల కిరణ్



తిరుపతి కదిలించే వార్త 14 ఏప్రిల్ తిరుపతిలో బస్టాండ్ భారత రాజ్యాంగ నిర్మాత, మహా మేధావి, సామాజిక న్యాయ సాధకుడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ జూ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మరియు తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా చీర్ల కిరణ్ మీడియా తో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, న్యాయం, మహనీయుడని, ఆయన రూపొందించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు, రక్షణ, గౌరవాన్ని కల్పించే శాశ్వత దారిదీపంగా నిలిచిందని, "విద్య పొందండి సంఘటితమవండి -- పోరాడండి" అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకం అని తెలిపారు. సమాజంలో సమానత్వం, సోదరభావం, న్యాయం నెలకొల్పడమే అంబేద్కర్ లక్ష్యం అని, ఈ సందర్భంగా తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి గుంటూరు రేఖ, డిప్యూటీ సెక్రటరీ ఈశ్వర్ నాయక్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.

### - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 14

రాజ్యాంగ నిర్మాత, బహుముఖ ప్రజ్ఞాశాలి, కుల వ్యవస్థ నిర్మూలన, కులాంతర వివాహాలను ప్రోత్సహించినటువంటి వ్యక్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి దాసరి రవిశంకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ స్థాపనకు అంబేద్కర్ చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. తదనంతరం మాట్లాడుతూ,లౌకికవాది, ప్రతిభావంతుడు, దశా దిశా నిర్దేశకుడు, అణగారిన వర్గాల కోసం అహర్నిశలు పోరాడిన వ్యక్తి, చిన్నప్పటి నుంచే ఎంతో కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకున్న వ్యక్తి. అత్యంత నిరుపేద కుటుంబంలో పుట్టి,సామాన్యుడు కూడా ఒక అభ్యున్నత స్థాయికి చేరుకోగలడు అని నిరూపించిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ అని దాసరి రవిశంకర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు యుగంధర్, పుల్లయ్య, వెంకట సుబ్బయ్య,రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామిపుట్టినరోజు వేడుకలు.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 14

వేంపల్లె నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వేంపల్లెలో మంగళవారం ఘనంగా అయ్యప్ప స్వామి పుట్టినరోజు అయ్యప్ప స్వామి గణపతి, అభిషేకము, మేల తాళాలతో బ్యాండు వాయిద్యాలతో వేంపల్లె పురవీధుల గుండాఅయ్యప్ప స్వామి గ్రామోత్సవాన్ని వేంపల్లె నాయి బ్రాహ్మణ సేవా సంఘ అయ్యప్ప భక్త బృందము ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు గురు స్వాములు అయ్యప్ప భక్తులు నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ నిర్వహించిన పోలీసులు.

### ఎస్.ఐ.లు తిరుపాల్ నాయక్, తాహిర్ హుస్సేన్.




వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 14


వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సైలు తిరుపాల్ నాయక్, తాహిర్ హుస్సేన్లు హెచ్చరించారు. మంగళవారం స్థానిక పట్టణంలోని రవి రెడ్డి పెట్రోల్ బంకు దగ్గర రికార్డ్స్ సరిగా లేని వాహనాలకు, లైసెన్స్ లేని వ్యక్తులకు, హెల్మెంట్ వాడని వ్యక్తులకు ఫైన్ విధించారు. అనంతరం ఎస్.ఐ.లు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ఎలిమెంట్ వాడాలి. హెల్మెట్ అనేది మీ జీవిత భద్రత ఈ హెల్మెట్ వాడకపోవడం వల్ల రోడ్డు యాక్సిడెంట్ రూపంలో ఎంతోమంది ప్రాణాలు పోతున్నాయి. కనుక ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలి. లైసెన్స్ ఉన్న వ్యక్తులు మాత్రమే వాహనాలు నడపాలి. లైసెన్స్ కానీ, వాహనాల పత్రాలు సరిగా లేకుంటే ఆ వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ఈ వాహనాల తనిఖీ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీనాథ్, వెంకటేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### - సీఐ టి.నరసింహులు



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 14



సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ టి.నరసింహులు హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం సీఐ నరసింహులు తన సిబ్బందితో కలిసి పలు ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు. ఎద్దులకొండ ఏరియా, అలిరెడ్డిపల్లి వంతెన, తువ్వపల్లె రహదారి వెంట డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీఐ నరసింహులు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి, జూదం, తదితర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేంపల్లె పట్టణ పరిసరాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ టి.నరసింహులు సూచించారు.

# డి.ఎస్.పి, సీఐ ని కలిసిన దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడుడాక్టర్ కోలా ప్రసాద్





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 14

పులివెందుల పట్టణంలోని డి.ఎస్.పి కార్యాలయంలో డి.ఎస్.పి మురళి నాయక్, అర్బన్ పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీరామ్ ను మంగళవారం దళిత ఫెడరేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ మర్యాదపూర్వకంగా వారిని కలసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం వారికి చిత్రపటాలను అందించడం జరిగిందన్నారు. భారతదేశ పరిస్థితుల అనుగుణంగా దేశంలో ఉండాల్సిన చట్టాలను బిఆర్ అంబేద్కర్ రచించడం జరిగిందన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలన్నారు. దళితులపై జరిగే దాడులను ఎప్పటికప్పుడు ఖండించడం జరుగుతుందన్నారు. దళితులపై దాడులు జరిగితే పోలీసులు విచారణ జరిపి దళితులకు న్యాయం చేయాలని వారిని కోరారు. అంతకుముందుగా పట్టణంలోని ఆయన కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన 135వ జయంతి కేకును కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిటెక్ రవి దళితులను కించపరిచి మాట్లాడలేదు

### - టీడీపీ ఎస్సీసెల్ నాయకుడు మిద్దె మురళి



తొండూరు కదిలించే వార్త ఏప్రిల్ 14

పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఎక్కడా కూడా దళితులను కించపరిచేలా మాట్లాడలేదు. పడగొట్టిన బస్ స్టాండ్ సర్కిల్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం పబ్లిక్ ప్లేస్‌లో ఉంది, అది అందరి సొత్తు. అని టీడీపీ ఎస్సీసెల్ నాయకుడు మిద్దె మురళి పేర్కొన్నారు .వైసీపీ నాయకులు బీటెక్ రవి మీద చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ టీడీపీ ఎస్సీసెల్ నాయకుడు మిద్దె మురళి మాట్లాడుతూ బీటెక్ రవి దళితులను కించపరిచే వ్యక్తి అయితే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ని ఎన్నికల ప్రచార భాగంలో పులివెందులకు పిలిపించి వారికి ఘనంగా సన్మానం చేసి దళిత బహిరంగ సభను విజయవంతం చేసిన ఘనత బీటెక్ రవిదే, గతంలో మీరు ఎమ్మా ర్పీఎస్ నాయకులము అని చెప్పుకునే మీరు మందకృష్ణ మాదిగ పులివెందులకు వచ్చినప్పుడు పులివెందులలో ఎస్సీ నాయకులమని చెప్పుకునే ఏ ఒక్క ఎస్సీ సభ్యులు అయినా వచ్చారా , ఇంకా రెండవది రెడ్ బుక్ రాజ్యాంగం అంటున్నారు గత ప్రభుత్వంలో దళితుల మీద జరిగిన దాడులు గురించి ఏనాడు మాట్లాడను మీరు బీటెక్ రవిగురించిమాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉంది. పెద్దకూడల దళిత మహిళ అతికిరాతికంగా చంప పంపబడింది,అంకాలమ్మగూడూరులో ఒక దళితుడు చనిపోయారు అప్పుడు మీరు మాట్లాడలేదు దళిత డాక్టర్ సుధాకర్ ను చంపినప్పుడు అలాగే దళిత యువకుడిని శిరోమండనం చేసినప్పుడు అసైన్మెంట్ కమిటీలో ఎస్సీలకు భూములు రానప్పుడు ఎవరు ఏం మాట్లాడలేదు దళితులు ఏమేమి కోల్పోతున్నారో వాటి గురించి మాట్లాడితే బాగుంటుంది అని వారు అన్నారు. మా కూటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు నారా లోకేష్ మా ఇన్చార్జ్ బీటెక్ రవి బీసీలను దళితులను ప్రతి ఒక్కరిని ముందుకు తీసుకువెళ్లడమే మా పార్టీ లక్ష్యం అని పేర్కొన్నారు

# ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు





పులివెందుల కదిలించే వార్త కదిలించే వార్త ఎప్రిల్ 14

పులివెందుల అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహశీల్దార్ వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2026 సంవత్సరంలో విధి నిర్వహణలో భాగంగా అగ్ని ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బంది త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం ఏర్పాటు చేసిన అగ్నిమాపక స్మారక చిహ్నానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అగ్ని ప్రమాదాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన బ్రోచర్లు,వాల్ పోస్టర్లు మరియు పాంప్లెట్లను డిప్యూటీ తహశీల్దార్ విడుదల చేశారు. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ పి.సునీల్ కుమార్, అగ్నిమాపక సిబ్బంది మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు



కడప ఏప్రిల్ 14 కదిలించే వార్త భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు కడప నగరంలో ఘనంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి కొత్త బస్టాండు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ సంఘాల నాయకులు, యువత, విద్యార్థులు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కు అతిథులుగా శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల అధినేత (ముద్దనూరు )గాజుల శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ నాయకులు జయవర్ధన్, సుబ్బరాయుడు, గురప్ప, ఆంజనేయులు అంకన్న లు మాట్లాడుతూఅంబేద్కర్ ఆశయాలు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్. యన్ రాజా, రామ్మూర్తి నాయక్,మాతయ్య, బి. నారాయణ, నాగేంద్ర, రాజేంద్ర ప్రసాద్, మల్లెల జగదీశ్, జగన్ నాయక్, నాగరాజు,ఓబయ్య గోపి, హరి, దినేష్, కొట్టం సుబ్బారావు,అఖిల్ చిన్న సుబ్బయ్య యాదవ్, ఓబుళపతి, దేవర కృష్ణ,పలువురు ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## రాయలసీమ ఎత్తిపోతల పథకం పై వైసిపి నేతలతో ఎక్కడైనా చర్చిద్దాం

### - ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి



కడప ఏప్రిల్ 14 కదిలించే వార్త

కడపలో రాయలసీమ ఎత్తిపోతల పథకం అంశంపై వైసీపీ నేతలతో ఎక్కడైనా చర్చకు సిద్ధమని ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం కడప నగరం డీసీఎంఎస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూరాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి ఆపింది వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని ఆరోపించారు. అవసరం ఉన్నా... ప్రణాళికలో లోపాలు ఉన్నాయని, రెండు రాష్ట్రాలు కలిసి చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. గతంలో మోటర్ల కొనుగోలులో అవకతవకలు జరిగాయని, భారీగా నిధులు వృథా అయ్యాయని ఆరోపించారు. ఈ రాయలసీమ ఎత్తిపోతల పథకం అంశంపై ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధమని, అవసరమైతే తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడానికైనా సిద్ధమని రాంగోపాల్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ జయప్రకాష్ పాల్గొన్నారు.

## రాజకీయం కన్నా రాజ్యాంగం ఉన్నతమైనదని డా.బాబాసాహెబ్ కు ఘన నివాళి



కడప ఏప్రిల్ 14 కదిలించే వార్త రాజకీయం కన్నా రాజ్యాంగం ఉన్నతమైనదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బావ ధారకు మనం ఇవ్వగలిగిన నిజమైన గౌరవమని వ్యక్తిత్వం, ఆలోచన విధానం ఒక కాలానికో, ఒక వర్గానికో పరిమితమైన కావని ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ ద్రాక్షం శ్రీనివాసులు అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కడప నగరంలో కొత్త బస్టాండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు కడప ఎర్రముక్కపల్లె నందు ఏఐవై హెచ్ పి ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. నిజమైన అంబేద్కర్ భావనలు అంటే అన్యాయాన్ని ప్రశ్నించే చైతన్యం బాబాసాహెబ్ తాత్వికత చాలా లోతైనదని, అంబేద్కర్ దృష్టిలో నిజమైన స్వేచ్ఛ అంటే రాజకీయ స్వాతంత్రం మాత్రమే కాదది సామాజిక ఆర్థిక స్వేచ్ఛ కూడా మనిషిని మనిషిగా గౌరవించని ఏ వ్యవస్థ అయినా, నేటి భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటుకు మూలం అంబేద్కర్ రాసిన "ద ప్రాబ్లం ఆఫ్ ది రూపీ" అనే పరిశోధన గ్రంథమే. మతం కన్నా నైతికత గొప్పదని రాజకీయం కన్నా రాజ్యాంగం ఉన్నతమైనదని నమ్మడమే బాబాసాహెబ్ భావధారకు మనం ఇవ్వగలిగిన నిజమైన గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకుల హక్కుల పోరాట సమితి కడప జిల్లా అధ్యక్షులు పెనుగొండ పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి తోతుకు రామాంజనేయులు, కడప నగర అధ్యక్షులు సురు వెంకటసుబ్బయ్య, పూల గంగాధర్, నల్లబోతుల శ్రీనివాసులు, దేవరకొండ మురళి, ద్రాక్షం వెంకటరమణ, కన్వీనర్ రాగల గురవయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి....



కడప ఏప్రిల్ 14 కదిలించే వార్త కడప జిల్లా అట్లూరు మండలంలోని ఎస్ వెంకటాపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయా సాధన విగ్రహ కమిటీ కన్వీనర్, సభ్యులు పి కృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ కన్వీనర్ కృష్ణ మాట్లాడుతూ త్వరలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట నిర్మాణ దిశగా తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని వారోత్సవాలు కార్యక్రమం లో భాగంగా ఈనెల 18వ తేదీన భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి దళిత సంఘ నేతలు ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు పరశురాముడు, మలేం కొండయ్య, గోపాల్, చిన్న, శివశంకర్, సుధాకర్, సుబ్బరాయుడు, మునయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు పి ఆర్ టి యు రాష్ట్ర సిపిఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్



కడప ఏప్రిల్ 14 కదిలించ వార్తడాక్టర్ బీమ్ రావ్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా నేడు కడప ఆర్. టి. సి సర్కిల్ నందు పి ఆర్ టి యు రాష్ట్ర సిపిఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్ ఆధ్వర్యం లో వై. ఎస్. ఆర్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి మోపూరి వెంకట శివారెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇ. రామమూర్తి, రాష్ట్ర కార్యదర్శి పి.నరసింహులు, రాష్ట్ర కౌన్సిలర్లు సి. రవిశంకర్, కుంచా శ్రీనివాసులు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు ఎన్.లక్ష్మీకాంత్,ద్రాక్షం శ్రీనివాసులు, కె. చింతలరాయుడు,బి. ప్రసాద్, కె.ప్రభాకర్,ఎస్. బాబూ రెడ్డి,పి. రసూల్ బాబు, సురేంద్రనాథ్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, ఎస్. అజీమ్,ఎమ్. తుల్లా,క్రిష్ణ య్యయాదవ్, పుల్లయ్య యాదవ్, ఎన్. రమణ యాదవ్, ఆర్ ప్రతాపూడు, నాగరాజు,తోట నాగరాజు, ప్రసాద్ రెడ్డి, రమేస్ కుమార్, బాలగురివిరెడ్డి, రమణారెడ్డి, టి. సిద్ధారెడ్డి, వెంకటసుబ్బయ్య, సుబ్బనరసయ్య, శ్రీనివాసులు, జభిబుల్లా, సమద్, అజీజుద్దీన్, మధుబాబు, నాగేంద్ర, బాబు, ఖాదర్, రమణయ్య, కరుణాకర్, రమేస్ బాబు , భాస్కర్,చంద్రశేఖర్ రెడ్డి,సుబ్బారెడ్డి,పుష్పరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేసినపుడే మనమిచ్చే నిజమైన నివాళ్ళు.

### - మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా



కడప ఏప్రిల్ 14 కదిలించే వార్త 1891 ఏప్రిల్ 14 న యుగపురుషుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మించడంతో,దేశానికి నవశకం ఆరంభమైందని మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా అన్నారు. మంగళవారం డాక్టర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. డాక్టర్ అంబేద్కర్ అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడనీ, స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పిగా దేశానికి సేవలు అందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో 28 డివిజన్ టీడీపీ నేత అబ్దుల్లా,టీడీపీ శామీర్,కార్యకర్త ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళి

### - ఏపీ దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షు లు కైపు రామాంజనేయులు



కడప ఏప్రిల్ 14 కదిలించే వార్త

భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో ఉండే బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఏపీ దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనలకు ఆశాజ్యోతి గా ఎన్నో సంస్కరణలో అమలు చేసి జీవితాలలో వెలుగు నింపారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొమ్ము శ్రీనివాసులు, కడప జిల్లా అధ్యక్షుడు ఏసు పోగు రాజేష్, నగర అధ్యక్షుడు సి బాబు, మూడో డివిజన్ అధ్యక్షుడు మురారి చింతల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు చెప్పాలిసుబ్బయ్య, 3వ డివిజన్ కార్యదర్శి చెప్పలి గంగా ప్రసాద్, 15వ డివిజన్ అధ్యక్షుడు ఊట్కూరు వాసు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 14

ప్రజా సంకల్ప వేదిక నాయకులు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వేంపల్లె నాలుగు రోడ్ల కూడలిలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజా సంకల్ప వేదిక వైయస్సార్ కడప జిల్లా రాజకీయవిభాగ వైస్ ప్రెసిడెంట్ కే.గంగయ్య, మరియు కడప జిల్లా వైస్ ప్రెసిడెంట్ ముస్లిం మైనారిటీ షేక్ షబ్బీర్, వేంపల్లె మండల ప్రెసిడెంట్ చిన్నఓబులేసు, రైతు సంఘం వేంపల్లె మండలం ప్రెసిడెంట్ అన్నంరాజశేఖర్ రెడ్డి, మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ అన్నం లక్ష్మీదేవి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ ,అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు సమాన హక్కులు స్వేచ్ఛను కల్పించిన మహాను భావుడని, అంబేద్కర్ జీవితం యువతకు ఆదర్శ మని విద్య ద్వారా వ్యక్తి మరియు సమాజ అభి వృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఏఐటియుసి రాష్ట్ర 18వ మహాసభలు జయప్రదం చేయండి.

- ఆశాలపై వేధింపులు ఆపాలి..
- ఉద్యోగ భద్రత కల్పించాలి.
- సర్వీసులో చనిపోయిన ఆశాల కుటుంబాలను ఆదుకోవాలి.
- ఎ ఐ టి యు సి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటి వేణుగోపాల్, కే.సి.బాదుల్లా



కడప ఏప్రిల్ 14 కదిలించే వార్త

ఈనెల 26 నుంచి 29 వరకు తిరుపతిలో జరుగుతున్న ఏఐటియుసి రాష్ట్ర 18వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటి వేణుగోపాల్, కేసి బాదుల్లా ఆశా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్(ఎ ఐ టి యు సి అనుబంధం) జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అర్బన్ హెల్త్ సెంటర్ల లోని ముఖ్య లీడర్ల సమావేశం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు యు. మరియమ్మ అధ్యక్షతన జరిగినది. సమావేశ ప్రారంభంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. అనంతరం సమావేశంలో గుంటి వేణుగోపాల్, కేసి బాదుల్లా, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యు. మరియమ్మ, కే. కల్పన మాట్లాడుతూ జిల్లాలో ఆశా కార్యకర్తలను ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు క్లినిక్ లలో పనిచేయాలని, తరువాత ఫీల్డ్ లో పనిచేయాలని ఆశా లకు సంబంధం లేని అన్ని సర్వేలు ఆశా కార్యకర్తలే చేయాలని, సబ్ సెంటర్లు, క్లినిక్లను శుభ్రపరచాలని, బాత్రూంలో కడగాలని లేకపోతే విధులకు రాజీనామా చేయాలని, ఈ పని మాకు సంబంధం లేదు అని ఆశా మాట్లాడితే వేతనాలు ఇవ్వమని, మీకు సెలవులు లేవు అవసరమైనప్పుడు సెలవులు ఇవ్వమని, ఈ పని మీరు చేయకపోతే ఎంఏలు, బిఏ లు చదివిన వాళ్లు చాలామంది ఖాళీగా ఉన్నారు. మీ స్థానాలలో వారికి ఉద్యోగాలు ఇచ్చి పనులు చేయించుకుంటామని బెదిరించి వేధింపులకు గురిచేసి సంబంధము లేని పనులను చేయించడం దుర్మార్గమని అన్నారు.పని ఒత్తిడి వలన అనారోగ్యాలకు గురి అయ్యి క్యాన్సర్ వ్యాధితో ఇప్పటికే జిల్లాలో ఐదు మంది ఆశా కార్యకర్తలు మరణించారని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ద్వారా ఆశాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆశాల ద్వారా తెలుసుకొని తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అరకొరగా నెలలోమొదటి వారంలోవచ్చే వేతనం మార్చి నెల వేతనం ఏప్రిల్ 14వ తేదీ వచ్చినప్పటికీ ఇంతవరకు వేతనాలు ఇవ్వకపోవడం దారుణం అన్నారు.ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ 10 లక్షలు చేయాలని, సాధారణ సెలవులు, జాతీయ సెలవులు, పండగ సెలవులు, వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వీసులో మరణించిన ఆశాలకు గ్రాడ్యుటీ మొత్తం 1లక్ష 50 వేలు పూర్తిగా ఇచ్చి పది లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సర్వీసులో మరణించిన ఆశా స్థానంలో ఆశా కుటుంబంలోని కోడలునుగాని లేక కుమార్తె ను గాని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంగా సురేష్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ యు మద్దిలేటి ఆశా యూనియన్ జిల్లా నాయకులు బి శాంతమ్మ, అనసూయ, అమ్ములు, పాల కులాయమ్మ, వరలక్ష్మి, అనిత, శోభారాణి, గంగమ్మ, సరళ భార్గవి నారాయణమ్మ, మల్లేశ్వరి, సుధారాణి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి

### - కాంగ్రెస్ కడప నగర అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పీర్



కడప ఏప్రిల్ 14 కదిలించే వార్త

భారత రాజ్యాంగ సృష్టికర్త అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ కడప నగర అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పీర్ కాగితాల పెంటలోని కాంగ్రెస్ కార్యాలయంలో అంబేద్కర్ పటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ పీర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగము ఉన్నతమైనదని దళిత, బడుగు బలహీన వర్గాలకు ఆసరాగా ఉండే విధంగా అలాగే భారతదేశ ఔనత్యాన్ని పెంపొందించే విధంగా రూపొందించారని. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ నిబంధనలను తూచ తప్పకుండా పాటిస్తుందని, ప్రస్తుత పాలకులు రాజ్యాంగాన్ని సవరణల పేరుతో భ్రష్టు పట్టిస్తున్నారని, ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగం భారత రాజ్యాంగమని గర్వంగా చెప్పుకుంటున్నాను అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు,ఈ కార్యక్రమంలో కడప నగర డివిజన్ ఇంచార్జ్ అంజన్ కుమార్, ఫజరుల్లా, హాజీ, సౌదాకర్ సాదిక్, షేక్ అన్వర్, సయ్యద్ అన్వర్ కె ఎం డబ్లు ఏ, సుబ్రహ్మణ్యం, కరీం, సాదిక్, సర్దార్, ముబారక్, మహబూబ్ బాషా, సులేమాన్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాక్షేత్రంలో ప్రజాప్రతినిధులు హుందాగా వ్యవహరించాలి

- దళితులను కించపరిచేలా చిల్లర చేష్టలు అని వ్యాఖ్యలు చేసిన బీటెక్ రవి తక్షణమే క్షమాపణ చెప్పాలి
- బీటెక్ రవి వ్యాఖ్యలపై వైకాపా నాయకుల మండిపాటు





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 14

ప్రజాక్షేత్రంలో ప్రజా ప్రతినిధులు హుందాగా వ్యవహరించాలని, దళితులను కించపరిచేలా చిల్లర చేష్టలంటూ మాట్లాడిన బీటెక్ రవి పులివెందుల వైకాపా నాయకులు మండిపడ్డారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా బీటెక్ రవి వ్యాఖ్యలపై వైకాపా నాయకులు ప్రతిస్పందిస్తూ బడుగు బలహీన, దళిత వర్గాలు పండుగలా జరుపుకొనే అంబేద్కర్ జయంతి ని చిల్లర చేష్టలు అని మాట్లాడటం సిగ్గుచేటు, తక్షణమే బీటెక్ రవి క్షమాపణ చెప్పాలని, మీరు చేసే పనులే చిల్లర చేష్టలకు ఉదాహరణ, మొన్నటికి మొన్న గత 18 సంవత్సరాలుగా వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్న చలివేంద్రానికి, చలువపందిరికి మీ పార్టీ జెండాలు, బ్యానర్లు కట్టడాన్ని ఏ చేష్టలు అంటారో తెలపాలని, బీటెక్ రవి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం బహుషా మొదటి సారి కావడం వలన ఈ ఫ్లెక్సీలు, షామియానాలు కొత్తగా కనిపించి ఉండవచ్చునని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున అంబేద్కర్ జయంతి వర్ధంతి కార్యక్రమాలకు కచ్చితంగా విగ్రహానికి అలంకరణ, పూల మాలలు వేయడం అనవాయితీగా వస్తోందని, అంబేద్కర్ జయంతి సందర్భంగా అల్పాహారం ఏర్పాటు చేసే కార్యక్రమం లో భాగంగానే షామియానా వేయడం జరిగిందని, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఖర్చు మొత్తం భరించిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి కి కృతజ్ఞతగా 135 వ అంబేద్కర్ జయంతి సందర్భంగా జగన్, అవినాష్ ఫోటోలు వేయడం జరిగిందని, మీ పార్టీ లోనే కాదు మా పార్టీ లో కూడా బీపీ వచ్చే వారు ఉంటారు మాట్లాడే సమయంలో భాద్యత గా హుందాగా వ్యవహరించాలని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ముందస్తుగా పోలీస్ ల అనుమతి కూడా తీసుకోవడం జరిగిందని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం దగ్గరకు వచ్చి నివాళులు అర్పించకుండా రాజకీయాలుమాట్లాడటం నీ దిగజారుడు తనానికి నిదర్శనమని, తదనంతరం దళితులను కించపరిచేలా చిల్లర చేష్టలు అని వ్యాఖ్యలు చేసిన బీటెక్ రవి, దళితులుగా పుట్టాలని ఎవ్వరైనా కోరుకుంటారా అని వ్యాఖ్యలు చేసిన చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ 'కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు కోళ్ల భాస్కర్, వైసిపి నాయకులు కృష్ణ మూర్తి, మాజీ కో ఆప్షన్ సభ్యులు దాసరి చంద్రమౌళి, బీసీ నాయకులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు,

- రాజ్యాంగ స్ఫూర్తిని పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత జిల్లా ఎస్పీ.
- జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లలో అంబేద్కర్ గారికి ఘన నివాళులు
- రాజ్యాంగ విలువలను కాపాడటంలో పోలీసుల పాత్ర కీలకం తిరుపతి ఎస్పీ



తిరుపతి క్రైమ్ కదిలించే వార్త 14 ఏప్రిల్

తిరుపతిలో ఎస్పీ కార్యాలయంలో భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలొ జరిగిన కార్యక్రమంలొ జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు. ఘనంగా నివాళులు అర్పించారు. ఈ జయంతిని పురస్కరించుకొని తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు,ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి గౌరవ నివాళులు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విశిష్ట సేవలను స్మరించుకుంటూ, ఆయన భారత రాజ్యాంగ రూపకల్పనలో పోషించిన కీలక పాత్రను కొనియాడారు. 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మౌ పట్టణంలో జన్మించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు గొప్ప విద్యావేత్త, న్యాయవాది, సామాజిక సంస్కర్తగా దేశానికి అమూల్యమైన సేవలు అందించారని తెలిపారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. అలాగే పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసి, అంటరానితనం, వివక్ష నిర్మూలన కోసం నిరంతరం పోరాటం చేసిన మహానుభావుడిగా అంబేద్కర్ గారు అని పేర్కొన్నారు. చట్టం ముందు అందరూ సమానమనే సూత్రాన్ని రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అందించిన మహోన్నత వ్యక్తిగా ఆయనను కొనియాడారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి తరానికి మార్గదర్శకమని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీ వెంకట్రావు (పరిపాలన)శ్రీ రవి మనోహర్ ఆచారి (శాంతి భద్రతలు) శ్రీ శ్రీనివాసులు (క్రైమ్స్) మరియు పోలీస్ అధికారులు, ఆర్ఐలు, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేళ రామకుప్పం గురుకుల పాఠశాలను దత్తత తీసుకున్న మెగా ఇంజనీరింగ్ సంస్థ

- మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ చొరవను అభినందించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



చిత్తూరు రూరల్ కదిలించే వార్త 14 ఏప్రిల్ చిత్తూరు/రామ్ కుప్పం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకుని రామకుప్పం మండలంలోని బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల అభివృద్ధికి నూతన అధ్యాయం మొదలైంది. ప్రముఖ పారిశ్రామిక సంస్థ మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మీఇఐఎల్) ఈ పాఠశాలను దత్తత తీసుకుని, అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దేందుకు ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలో ఆ మెగా సంస్థను చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభినందించారు. అనంతరం జరిగిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు, చిత్తూరు జిల్లా కలెక్టర్ శ్రీ సుమిత్ కుమార్ (IAS), మెగా ఇంజనీరింగ్ ప్రతినిధి శ్రీ M.G.V.K. భాను (Rtd. IAS), KADA ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మత్ (IAS), ప్రభుత్వ విప్ మరియు మీజ శ్రీ కంచర్ల శ్రీకాంత్ APSRTజ వైస్ చైర్మన్ శ్రీ ౹ా.ా. మునిరత్నం ౹ాఖవీ ఖణూా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పాల్గొని, అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేళ మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ ముందుకు వచ్చి, మహత్తర కార్యక్రమానికి పూనుకోవడం స్ఫూర్తి దాయకం అన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అనంతరం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శ్రీ M.G.V.K. భాను గారు మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. వారి ఆలోచనా దృక్ప థాన్ని మార్చి, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం ద్వారానే దీర్ఘకాలిక అభివృద్ధి సాధ్యమవుతుంది. విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకునేలా వారిని మానసికంగా సిద్ధం చేస్తాం" అని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి రోజే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం పట్ల అధికారులు హర్షం వ్యక్తం చేశారు. కేవలం మౌలిక సదుపాయాలే కాకుండా, విద్యార్థుల సమగ్ర వికాసం కోసం మెగా సంస్థ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అధికారులు, నాయకులు తెలిపారు.

# 5వ రోడ్డులో ఘనంగా పెద్దమ్మ జాతర

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఘన స్వాగతం పలికిన కాలనీవాసులు.. పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు
- కాలనీ వాసులకు స్వయంగా భోజనం వడ్డించిన ఎమ్మెల్యే







**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 14 :**

అనంతపురం నగరంలోని 5వ రోడ్డులో పెద్దమ్మతల్లి జాతర ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాలనీవాసులు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాలనీలో వెలసిన పెద్దమ్మ అమ్మవారి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం జరిగిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకి కాలనీ వాసులతో పాటు స్థానిక టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీవాసులకు ఆయన స్వయంగా భోజనం వడ్డించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సందడిగా గడిపారు. అనాదిగా వస్తున్న సంప్రదాయాలను కాలనీవాసులు కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రశంసించారు. అమ్మవారి కృపాకటాక్షాలు కాలనీవాసులతో పాటు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు

# అణగారిన వర్గాల పాలిట దేవుడు అంబేద్కర్.. ఎమ్మెల్యే దగ్గుపాటి

- అర్బన్ టీడీపీ కార్యాలయం, జడ్పీ వద్ద ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు
- అంబేద్కర్ ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు
- ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం చేసిన సాకే లక్ష్మీనరసింహా
- ఎన్నో దేశాలకు అంబేద్కర్ రాజ్యాంగమే స్ఫూర్తి అన్న ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 14 :**

సువిశాలమైన భారతదేశానికి పవిత్రమైన రాజ్యాంగాన్ని అందించి అంబేద్కర్ ఒక దేవుడిగా కొలవబడుతున్నాడని... అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అర్బన్ టీడీపీ కార్యాలయంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కూడా భారీ స్థాయిలో వేడుకలు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యేలు బండారు శ్రావణిశ్రీ, ఎమ్మెస్ రాజు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరితో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటి కూడా పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆతర్వత జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఒక పేద కుటుంబంలో పుట్టి ఎన్నో ఉన్నతమైన చదువులు చదివి దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్ల అన్ని వర్గాల వారికి సమాన హక్కులు దక్కుతున్నాయన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కేవలం ఒక్క భారతదేశానికి కాకుండా ఎన్నో దేశాల వారికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. అలాంటి మహనీయుని ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పాలన సాగుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్



అహ్మద్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంబేద్కర్ జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాల

డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా టీడీపీ నేతలు పలు చోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి, క్లస్టర్ ఇంచార్జ్ సాకే లక్ష్మీనరసింహ (సాకే లచ్చి) అధ్వర్యంలో సర్వజన వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగ్గుపాటి హాజరయ్యారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా రోగులకు, వారి సహాయకులకు అన్నదానం చేశారు. ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన వారిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా అభినందించారు.



# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు

**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 14 :**





డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ భారత రాజ్యాంగ నిర్మాత దళిత బడుగు బలహీన పీడిత వర్గాల ప్రజలకు వన్నెతెచ్చినటువంటి అంబేద్కర్ గారి జయంతి ఘనంగా జరుపుకోవాలని ప్రతి గ్రామా ల్లోనూ ప్రతి పట్టణాల్లోనూ ఆయ న స్మరిస్తూ ఆయన చేసిన మంచి మాటలను అందరి హృదయాల్లో మను షుల్లో ఉంచుకొని ఐకమత్యతో రాజ్యాంగ సూచనలు యువత గుర్తించుకోవాలని ఓబులేసు పేర్కొన్నారు పలు కార్యక్ర మాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని వారి ఆహ్వానించిన వారి అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాబోవు రోజుల్లో విద్య తోనే ప్రతి ఒక్కరూ చదువుకోవాలని కోరడం జరిగినది అన్నారు.



## భారత రాజ్యాంగ సృష్టికర్తకు ఘన నివాళులు : రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ REF

**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 14** :భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించడం జరిగింది కార్యక్రమంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజ్ ఆధ్వర్యంలో, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర ,రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎండి నాగభూషణం, రాష్ట్ర గౌరవాధ్యక్షులు వలిగొండ రామకృష్ణ, పంచాయతీ సెక్రటరీల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వర్ల శంకర్ రాయలసీమ అధ్యక్షుడు ఆదినారాయణ సహా సహకారంతో కార్యక్రమం జరిగింది. అంబేత్కర్ లేకుంటే మహిళా సమాజమే లేదు వాళ్ళ అభివృద్ధి లేదు మహిళా సమాజమంతా ఆయనకు చాలా రుణపడి ఉన్నారు ఉద్యోగ శ్రామికులకు 14 గంటల పని గంటల నరకయాతన నుండి 8 గంటల పని హక్కును సాధించిన గొప్ప వ్యక్త భారతదేశంలో మహిళలకు ప్రసూతి హక్క కల్పించిన తొలి మహనీయుడు,కష్టానికి తగ్గ ఫలితం అందాలని 'కనీస వేతన చట్టం' ద్వారా ఆర్థిక భద్రత చేకూర్చారు. లింగ భేదం లేకుండా ఒకే రకమైన పనికి పురుషులతో సమానంగా మహిళలకు వేతనం సాధించార, ప్రాథమిక హక్కులు, పౌర హక్కు లు, కల్పించింది కేవలం దీ= అంబేద్కర్ మాత్రమే ఇలా దేశాన్ని నడిపించే మహాశక్తిగా భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి, ప్రపంచానికి ఒక దిక్సూచి అయ్యాడు ఈరోజు ప్రపంచ దేశాలు కూడా అంబేద్కర్ పుట్టినరోజును జ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటున్నారు మనదేశంలో మహారాష్ట్ర ప్రభుత్వం కూడా జ్ఞాన



దినోత్సవంగా ప్రకటించి జరుపుకుంటుంది.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేపమాను వినోద్ కుమార్, జిల్లా కార్యదర్శి తిప్పేస్వామి, మునిసిపల్ ఉద్యోగులు, జానీ శంకర్, కార్యదర్శి వెంకటయ్య ,శ్రీకాంత్, న్యాయవాది రామాంజనేయులు, టీచర్ లక్ష్మనేంద్ర, కార్యదర్శి వీరేష్ పాల్గొని విజయవంతం చేశారు.

# భారత దేశ మార్గదర్శి డాక్టర్ అంబేద్కర్..

- జయంతి వేడుకల్లో ఐడీసీ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 14 :

భారతదేశ మార్గదర్శి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం అనంతపురం జడ్పీ కార్యాలయంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవ సభ కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ ఆనంద్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు తో కలిసి పాల్గొన్నారు. ప్రపంచ దేశాలు గర్వించదగ్గ మేధావిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఖ్యాతి గడిచారని.. అలాంటి మహా నాయకుడి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పత్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.

# వైద్య ఆరోగ్యశాఖలో భారత రత్న డా.బి. ఆర్.అంబేద్కర్ గారి 135 వ జయంతి



అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, ఏప్రిల్ 14 :

ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం అనంతపురం నందు భారత రత్న డా.బి. ఆర్.అంబేద్కర్ గారి 135 వ జయంతి ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు రెడ్డి, మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించి, ఆత్మ గౌరవం పెంచి అందరికీ రాజ్యాంగ ఫలాలు పంచిన మహనీయుడు డా.బి. ఆర్.అంబేద్కర్ గారు అని ఆయన కోరిన సమ సమాజ స్థాపన కోసం సమాన హక్కులు అవకాశాలు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అప్పుడే ఘనమైన నివాళి అందించిన వాళ్ళం అవుతామని ప్రజాస్వామ్య వ్యవస్థ లో కీలక మైన భారత రాజ్యాంగాన్ని రచించి రాజ్యాంగ నిర్మాత గా చరిత్రలో తనదైన ముద్ర వేసారు అని శ్లాఘించారు. ఆ మహాశయుని ఆశయాల సాకారం కోసం మనమందరం కలసి కృషి చేయాలని అధికారులను మరియు సిబ్బందిని కోరారు.ఈ కార్యక్రమంలో డెమో నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మి నారాయణ, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు,MPHEO ,బలరామిరెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పీవీకేకే ఐటి లో "రాడికల్ మైండ్స్ " పూల్ క్యాంపస్ ప్రాంగణ నియామకాలు




అనంతపురం రూరల్ విద్య, కదిలించే వార్త, ఏప్రిల్ 14 :రుద్రంపేట, అనంతపురం లోని పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (PVKK-IT) లో ప్రముఖ సంస్థ Radical Minds ఆధ్వర్యంలో పూల్ క్యాంపస్ ప్రాంగణ నియామకాలను ఈ నెల 16వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు తెలిపారు.ఈ నియామక ప్రక్రియలో 2020 నుండి 2026 వరకు ఉత్తీర్ణులైన ఏదైనా బీటెక్, డిగ్రీ, పీజీ అభ్యర్థులతో పాటు అనుభవం ఉన్నవారు కూడా పాల్గొనవచ్చని తెలిపారు. అభ్యర్థులు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలలో కనీసం ఏదైనా ఒక భాషలో ప్రావీణ్యం కలిగి ఉండాలని సూచించారు. ఎంపికైన వారికి సపోర్ట్ ఎగ్జిక్యూటివ్‌గా బెంగళూరులో ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. జీతం సంవత్సరానికి గరిష్టంగా రూ.3 లక్షల వరకు ఉండనుంది.ఎంపిక ప్రక్రియలో హెచ్ఆర్ రౌండ్, ఆపరేషన్స్ రౌండ్‌లను నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్లేస్మెంట్స్ డీన్ డా. భాను కిరణ్ తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని, ఇలాంటి మరిన్ని ఉపాధి అవకాశాలను కళాశాల తరచుగా కల్పిస్తుందని కళాశాల చైర్మన్ డా. కిషోర్ పల్లె పేర్కొన్నారు.

# ఆదర్శప్రాయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- ఆ మహనీయుని అడుగుజాడల్లో అందరూ నడవాలి
- నగరపాలక సంస్థలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో కమీషనర్ జస్వంత్ రావు



అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, ఏప్రిల్ 14 :

వ్యక్తిగత ప్రయోజనాల కంటే సామాజిక ప్రయోజనాలే మిన్న అన్న భావనతో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కమీషనర్ జస్వంత్ రావు పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం నగరపాలక సంస్థలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుల నిర్మూలన కోసం పోరాడుతూ దేశాభివృద్ధికి చేసిన ఆయన కృషి అసాధారణమని తెలిపారు. విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమని నిరూపించిన మహానుభావుడు అని కొనియాడారు.ప్రపంచ దేశాలు సైతం భారత రాజ్యాంగాన్ని గౌరవంతో చూస్తున్నాయంటే, అక్షరాన్ని ఆయుధంగా మలుచుకుని ఆయన రూపొందించిన రాజ్యాంగం దేశ నిర్మాణానికి ఎంతగానో దోహదపడిందని అన్నారు.భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను భారత సమాజానికి పరిచయం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ టీపీఓ ఓంకార్, మేప్మా సీపీఎం కాటమయ్య, టౌన్ ప్లానింగ్ సూపరింటెండెంట్ నాగరాజు, మేప్మా సిబ్బంది,వర్క్ ఇన్స్పెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710